వివాహం ఒక పరిచర్య శీర్షికలు

# దైవిక నాయకత్వం

## చేతి పుస్తకం

## సంపుటి 5

కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను. **మతయి 28:19-20**

FDM .WORLD


Craig Caster


*Godly Leadership* in Telugu
*Marriage Is a Ministry series,*
*Volume 5 of 5*

**వివాహం ఒక పరిచర్య సిరీస్ నందు**

# దైవిక నాయకత్వం అయిదవ సంపుటి

**వివాహం ఒక పరిచర్య సిరీస్ నందు ఉన్న ఇతర శీర్షికలు:**

*బలమైన పునాది (సంపుటి 1)*

*ప్రేమ అంటే ఏమిటి ( సంపుటి 2)*

*ప్రత్యేక అవసరాలు ( సంపుటి 3)*

*భౌతిక నెరవేర్పు ( సంపుటి 4)*

*నాయకుని మార్గదర్శిని*

**FDM.world ద్వారా ఇతర చేతి పుస్తకములు**

క్రిస్టియన్ ఫౌండేషన్ ట్రూత్స్: ఎ స్ట్రాంగ్ ఫౌండేషన్ ఫర్ ఎ డిసిపుల్, క్రెయిగ్ కాస్టర్

పేరెంటింగ్ ఈజ్ మినిస్ట్రీ సిరీస్, క్రెయిగ్ కాస్టర్

అండర్ స్టాండింగ్ టీన్స్, క్రెయిగ్ కాస్టర్

అన్ని FDM.world చేతి పుస్తకములు వ్యక్తిగత అధ్యయనం కోసం, చిన్న సమూహాల కోసం, శిష్యత్వ సాధనాలుగా మరియు కౌన్సెలింగ్‌లో సిఫార్సు చేయబడ్డాయి.

దయచేసి గమనించండి: ఆరంభ చేతి పుస్తకముల నుండి అన్ని ఖాళీ పేజీలు తీసివేయబడ్డాయి. ఈ కారణంగా కొన్ని పేజీ సంఖ్యలు దాటవేయబడవచ్చు.

# దైవిక నాయకత్వం

## వివాహం ఒక పరిచర్య సిరీస్

## సంపుటి 5

## క్రెయిగ్ కాస్టర్

**కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతోకూడ ఉన్నానని వారితో చెప్పెను.**

**(మత్తయి 28:19—20)**

FAMILY DISCIPLESHIP MINISTRIES

**Phone: (619) 590-1901**

**Email: info@FDM.world**

**Websites: www.FDM.world, www.discipleshipworkbooks.com**

***Godly Leadership,*** **Marriage Is a Ministry Workbook, Volume 3, by Craig Caster**

**ISBN 978-1-7331045-2-4** **Print and Electronic Version Copyright © 2019 by Craig Caster. *All rights reserved* Print and Electronic Version Copyright © 2020 by Craig Caster. All rights reserved.**

**09012020 revision** **Unless otherwise noted, all Scripture quotations are taken from the New King James Version®. Copyright © 1982 by Thomas Nelson. Used by permission. All rights reserved.**

**Scripture quotations marked AMP are taken from the Amplified Bible. Copyright © 2015 by The Lockman Foundation, La Habra, CA 90631. All rights reserved. For Permission to Quote information visit http:// www.lockman.org/. Scripture quotations marked KJV are taken from the King James Version, 1987 printing. Public domain.**

**Scripture quotations marked NLT are taken from the Holy Bible, New Living Translation, copyright © 1996, 2004, 2015 by Tyndale House Foundation. Used by permission of Tyndale House Publishers, Inc., Carol Stream, Illinois 60188. All rights reserved.**

**Without limiting the rights under copyright reserved above, no part of this publication——whether in printed or e book format, or any other published derivation——may be reproduced, stored in or introduced into a retrieval system, or transmitted, in any form or by any means (electronic, mechanical, photocopying, recording, or otherwise), without prior written permission.**

# విషయ సూచిక


ముందుమాట_______________________________________________1

పరిచయం ________________________________________________3

పాఠం 1: దేవుని మార్గంలో నడిపించడం___________________________6

పాఠం 2: దేవుని వాగ్దానాలను విశ్వసించడం________________________15

పాఠం 3: అనుదినం దేవుణ్ణి విశ్వసించడం__________________________21

పాఠం 4: తండ్రి ప్రభావం ______________________________________32

పాఠం 5: గృహ యాజకులు -____________________________________38

అనుబంధం యమ్ - సాధారణ అడ్డంకులు___________________________45

అనుబంధం పి - విశ్వాసము మరియు క్షమాపణ______________________50

అనుబంధం వనరులు Q _____________________________________ 69

ఆనుబంధం నిఘంటువు_______________________________________ 71

రచయిత గురించి-___________________________________________72

కుటుంబ శిష్యత్వ పరిచర్యల గురించి_____________________________73

# ముందుమాట

అనేకమంది తల్లిదండ్రులు కనీసం రెండు సంగతుల మీద అంగీకరిస్తారు: పిల్లలను పెంచడం అద్భుతమైన సంగతి మరియు అది కష్టమైన సంగతి. ప్రతి వ్యక్తిత్వం యొక్క అసమానత కోసం సర్దుబాట్లు చెయ్యవలసి ఉంది. పిల్లలను వినోదభరితంగా ఉంచడం ఒక సవాలుగా ఉంటుంది. అయితే నిజంగా కఠినమైన అంశం క్రమశిక్షణ. దంపతులు తప్పనిసరిగా ఒక జట్టుగా పని చేయాలి, ఒంటరి తల్లిదండ్రులు వెనుక సహకారం లేకుండా పని చేస్తున్నారు మరియు ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలను పుట్టినప్పటి నుండి యుక్తవయస్సు వరకు కాపాడడం మరియు వారికి తర్ఫీదు ఇవ్వడం విషయంలో సవాలును ఎదుర్కొంటున్నారు. ఎప్పుడు, ఎక్కడ, ఎలా, ఎంత, ఎంత తరచుగా, ఎంతకాలం, మరియు ఇది నిజంగా పని చేస్తుందా అనేవి విలువైన, అవిధేయత చూపే పిల్లల ముఖంలోనికి చూస్తున్న తల్లిదండ్రుల ఆలోచనలలో కొన్ని ప్రశ్నలు మాత్రమే. అయితే సత్యం, నేడు చాలా మంది తల్లిదండ్రులకు ఎక్కడికి వెళ్లాలో తెలియడం లేదు, వారి స్వంత తల్లిదండ్రులు సరైన పని చేశారని నమ్ముతారు మరియు తమను తాము సన్నద్ధం చేయలేదని భావిస్తున్నారు.

అయితే వినే వారికి సహాయం ఉంది. సమస్తమును సృష్టించిన దేవుడు మనకు ఎటువంటి మార్గదర్శకత్వం లేకుండా మనలను విడిచిపెట్టలేదు. మనం కుటుంబం అని పిలుస్తున్న సంస్థ యొక్క సృష్టికర్త మరియు ఏవిధంగా విజయవంతం కాగలము అని ఆయన వాక్యంలో స్పష్టమైన హెచ్చరికలను ఆయన మనకు అనుగ్రహించాడు. మనకు శత్రువు ఉన్నాడు కనుక మనం దీనిని తీవ్రంగా పరిగణించాలి. అపవాది, సాతాను మనకు వ్యతిరేకంగా పని చేస్తున్నాడని మరియు కుటుంబం యొక్క బలాన్ని విచ్ఛిన్నం చేయడానికి వాడు ఇష్టపడుతున్నాడని బైబిలు చెపుతుంది, సంఘం, సమాజం మరియు నశించిన లోకానికి మన సాక్ష్యం మీద కూడా ఒక దాడిగా ఉంది. అయితే దేవుడు, మన అవసరాలన్నిటినీ యెరిగిన వాడి ఎటువంటి యుద్ధాన్నైనా గెలవడానికి చాలిన ఆయన వాక్యాన్నీ మరియు పరిశుద్ధాత్మనూ మనకు ఇస్తున్నాడు.

విచారకరంగా, పిల్లలను పెంచడానికి బైబిలు తగినది అని అనేకమంది క్రైస్తవులకు తెలియదు, కాబట్టి వారు సహాయం కోసం గత అనుభవం లేదా ప్రాపంచిక తత్వశాస్త్రం వైపు మొగ్గు చూపుతారు. అయితే మన కుటుంబాలను బలోపేతం చేయడానికి దేవుని జ్ఞానం మరియు మార్గదర్శకత్వాన్ని వినడానికి మరియు వెదకడానికి ఇప్పుడు సమయం వచ్చింది. మన సృష్టికర్తకు లోబడడానికి మనం ఇష్టపడకపోయినట్లయితే, భవిష్యత్తు కోసం మనం ఏమి ఆశించగలం? మనం దేవుని చిత్తానికి వెలుపల పని చేసినప్పుడు, దాని ఫలితం గందరగోళం మరియు విధ్వంసం. ఇది నెమ్మదిగా రావచ్చు, కాబట్టి మనం గుర్తించలేము, అయితే దాని అంతం బాధే.

తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడం అనేది ఒక పరిచర్య క్రమం, పిల్లలను పెంచడం కోసం దేవుని ప్రణాళికను నేర్చుకోడానికి మీకు సహాయం చేస్తుంది. మీరు ఒక సాంప్రదాయ కుటుంబంగా గానీ, మిళిత కుటుంబంగా, ఒంటరి తల్లిదండ్రుల కుటుంబంగా లేదా మనమ సంతానాన్ని పెంచే తాతా, అమ్మమ్మలు లేదా నానమ్మలుగా పనిచేసినా, పిల్లల్ని పెంచడంలో దేవుని నియమాలు

ప్రభావవంతంగా మరియు నిశ్చయాత్మకంగా ఉంటాయి. మనమందరం దేవుని పిల్లలం, తల్లిదండ్రులు మరియు పిల్లలు ఒకేలా ఉంటాము మరియు సంతోషంతో నిండిన, విజయవంతమైన జీవితం యొక్క అవకాశం లేకుండా ఆయన మనలను ఎప్పటికీ విడిచిపెట్టడు. దేవుడు తన అద్భుతమైన, జీవితాన్ని మార్చే నియమాల ద్వారా మిమ్ములను దీవించును గాక, దేవుడు కోరుకొనే తల్లిదండ్రులుగా ఉండడానికి ఆయన మిమ్ములను మార్చడానికి మీరు ఆయనను అనుమతిస్తూ ఉండగా దేవుడు మిమ్మును ఆశీర్వదించును గాక!

## కలిసి ఈ ప్రార్థన చేయండి.

ప్రియమైన ప్రభువైన యేసూ, నిన్ను ఘనపరచి మరియు నిన్ను మహిమపరిచే తల్లిదండ్రులుగా ఉండటానికి మేము నీ సహాయం మరియు జ్ఞానాన్ని అడుగుతున్నాము. దయచేసి నిన్ను విశ్వసించే విశ్వాసాన్ని మరియు మేము చేస్తున్న తప్పులను మార్చే కృపను మాకు అనుగ్రహించండి. మేము మా పిల్లలను ప్రేమిస్తూ, వారికి తర్ఫీదు ఇచ్చే విధంగా నీ చిత్తాన్ని చేయడం ప్రారంభించడంలో మాకు సహాయం చెయ్యండి.

# పరిచయం

ఈ చేతిపుస్తకం మిమ్ములను శిష్యత్వపు మార్గంలోనికి తీసుకురావడానికి రూపొందించబడింది, అంటే దేవుని యొక్క నియమాలలో నడవడం. నడవడం వంటి పదాలను మనం ఉపయోగించినప్పుడు, ఈ నియమాల ప్రకారం జీవించడం నడక నేర్చుకోవడం వంటి ప్రాథమికమైనదని మీరు అర్థం చేసుకుంటారని మేము ఆశిస్తున్నాము.

**మన చేతి పుస్తకం యొక్క లక్ష్యాలు:**

1. తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడానికి దేవుడు సూత్రాలను ఉంచాడని మీకు చూపించడం,
2. ఈ నియమాలను అన్వయింప చెయ్యడానికి, సాధనాలు మరియు అన్వయాలతో మిమ్ములను సన్నద్ధం చేయడం, మరియు
3. దేవునికి విధేయత చూపడం ద్వారా వచ్చే క్షమాపణ, స్వస్థత మరియు ఐక్యతలోనికి మీ కుటుంబాన్ని నడిపించడం.

క్రీస్తు శరీరం యొక్క ముఖ్యమైన విభాగాలలో, అవగాహన కల్పించడంలో కుటుంబ శిష్యత్వం పరిచర్యలు సహాయపడడానికి ఉన్నాయి. ఇతరులను శిష్యులుగా చేయడంలో వైఫల్యం చెందడం అనేది తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడానికి నేరుగా సంబంధించినదిగా ఉంది. మరియు ఇది మనకు ఏ విధంగా తెలుసు? ఈరోజు నిరూపితమైన గణాంకాలలో మనం చూసిన, అనుభవించిన మరియు కనుగొన్న వాటి ద్వారా తెలుసుకున్నాము.

## ప్రక్రియ

ఈ అధ్యయనం నాలుగు సంపుటాలుగా విభజించబడింది. సంపుటి 1తో ప్రారంభించి, ప్రతి సంపుటిని క్రమంలో కొనసాగించండి. మీ ఆసక్తిని రేకెత్తించే సంపుటికి లేదా విభాగానికి మీరు దాటివెళ్ళేలా మీరు శోధించబడవచ్చు. అయితే అటువంటి సూచన చెయ్యబడలేదు, ఎందుకంటే ప్రతి సంపుటి మరియు పాఠం ఒకదాని మీద ఒకటి ఆధారపడి ఉంటాయి. ఉదాహరణకు, మీరు మీ పిల్లలను పెంచడం విషయంలో పట్టు సాధించాలానుకోవచ్చు, తద్వారా ఆ అధ్యయనం వైపుకు వెళ్తారు. అయితే మీరు దైవిక మార్గంలో మీరు క్రమశిక్షణ చెయ్యడానికి ముందు తప్పనిసరిగా నేర్చుకోవలసిన బైబిలు సూత్రాలు ఉన్నాయి. ఐదు రోజుల పాటు ప్రతిరోజూ ఒక పాఠాన్ని పూర్తి చేయడానికి పని చేయండి. స్థిరత్వంతో రోజువారీ అధ్యయనాన్ని నిర్మించడం ఆధ్యాత్మిక విజయానికి కీలకం.

ఈ సూత్రాలు ప్రయత్నించబడ్డాయి మరియు విజయవంతం అని నిరూపించబడ్డాయి. వాటిని నా స్వంత కుటుంబంలో మరియు అనేక ఆలోచన మరియు తల్లిదండ్రుల తరగతులలోనూ లెక్కలేనంత మంది మనుష్యుల జీవితాల ద్వారా అనుభవించాను. ఇది "తల్లిదండ్రులుగా ఉండడానికి ఐదు సులభమైన దశలు" అనే చేతిపుస్తకం కాదు అని దయచేసి అర్థం చేసుకోండి. బైబిలు పరమైన శిష్యత్వం అనేది సవాలుతో కూడిన కార్యం. మరియు మీరు మీ వైఖరులు మరియు ప్రవర్తనలలో కొన్నింటిని మార్చుకుంటూ ఉండగా, దేవుని చిత్తానికి మీ సమర్పణను కోరుతుంది. ఈ ప్రక్రియకు మీ సమర్పణ, త్యాగం మరియు వినయం అవసరం.

**ప్రతి దినాన్ని ప్రారంభించడం**

- మీ రోజువారీ అధ్యయనాన్ని మీ దేవునితో గడిపిన సమయంగా చూడండి మరియు ఆయన తన వాక్యం ద్వారా మీతో మాట్లాడాలని ఆశించండి.

- మీరు ఏ విభాగంలో మార్పు చెందాలి మరియు మీరు నేర్చుకుంటున్న వాటిని అన్వయించుకోవడానికి మీకు తగిన శక్తిని ఇవ్వమని దేవుణ్ణి అడుగుతూ, ప్రతి రోజును ప్రార్థనతో ప్రారంభించండి.
- ఆలోచనా విధానం గల మనస్తత్వాన్ని కలిగి ఉండండి. ఈ పుస్తకాన్ని పూర్తి చేశామని చెప్పడానికి తొందరపడకండి. మీతో మాట్లాడటానికి దేవునికి సమయం ఇవ్వండి మరియు మీరు నేర్చుకున్న వాటిని ధ్యానించండి.

**గమనించవలసిన సంగతులు**

ఈ అధ్యయనం ఒక నూతన ప్రాధాన్యత గలది, మరియు ఇందుకు అంకిత భావం గల సమయం అవసరం. పాఠాలు రోజువారీ ప్రాతిపదికన పూర్తిచేయాలి. మీరు ఒక రోజును కోల్పోయినట్లయితే, దానిని దాటవేయవద్దు, అయితే అన్ని పాఠాలను క్రమంగా పూర్తి చేయడానికి కృషి చేయండి.

ఒక్కోసారి మనం అధ్యాయాన్ని ప్రారంభించి పూర్తి చేయము. తల్లిదండ్రులుగా ఉండే మీ బాధ్యత యొక్క ప్రాముఖ్యతను పరిగణించండి మరియు ఈ అధ్యయనాన్ని నమ్మకంగా పూర్తి చేయడానికి నిర్ణయం తీసుకోండి. మీ ప్రాధాన్యతల గురించి మరియు మీరు ఈ సమర్పకు పైగా దేనిని ఉంచుతున్నారో ప్రార్థించండి. అవసరమైతే ప్రార్థన మరియు అధ్యయనం కోసం జవాబుదారీ భాగస్వామి సహాయాన్ని పొందండి

* వివాహం చేసుకున్నట్లయితే, మీ జీవిత భాగస్వామి ఈ ప్రయత్నంలో ముఖ్యమైన భాగస్వామి. కలిసిగా లేదా విడిగా అధ్యయనం చేయండి, అయితే మీరు నేర్చుకున్న వాటిని వైవాహిక మరియు సంతాన సమస్యలు మరియు మార్పులకు సంబంధించన వాటిని ఎల్లప్పుడూ చర్చించండి.

పాఠాలలో అందించబడిన మొత్తం సమాచారంలో మార్పు ఉండవచ్చు. మీరు ప్రతిదానిని పూర్తి చేసిన తరువాత, దేవునితో మీ సమయాన్ని ప్రణాళిక చేసుకోవడానికి మరియు దాని నుండి ఎక్కువ ప్రయోజనం పొందడానికి తదుపరి పాఠం కోసం ఎదురు చూడండి.

చేతి పుస్తకంలోని ప్రశ్నలకు సమాధానమివ్వడానికి మరియు మీ ఆలోచనలు మరియు ప్రార్థనలను నమోదు చేయడానికి చోటు ఇవ్వబడింది. మీరు ఈ చేతి పుస్తకమును డౌన్‌లోడ్ చేసి, ప్రింట్ చేసి ఉంటే, మీరు దీనిని మూడు-రింగుల బైండింగ్ లో ఉంచాలానీ మరియు వ్యక్తిగత దినచర్య మరియు వివరణ కోసం అదనపు కాగితాన్ని చేర్చాలనీ మేము సూచిస్తున్నాము.

**లోతుగా తవ్వడం**

ఈ విభాగం లేఖనాన్ని చదవడానికి, మరియు చెప్పబడుతున్న అంశానికి సంబంధపరచుకోడానికి అవకాశాన్ని సూచిస్తుంది. ఈ శిష్యత్వ ప్రక్రియలో మీరు బైబిలుతోనూ, తల్లిదండ్రులుగా పిల్లలను పెంచడానికి సంబంధించిన బైబిలు సూత్రాలు మరియు తల్లిదండ్రులుగా మీ నుండి దేవుడు ఆశిస్తున్నదానితోనూ మరింత సుపరిచితం అవుతారు. అనుబంధం టి పదకోశంలో కనిపిస్తాయి.

## వాస్తవ అంశం

ఇలాంటి పెట్టెలు బైబిలు నుండి పదాలు లేదా పదబంధాల నిర్వచనాలను అందిస్తాయి. మేము సుప్రసిద్ధమైన, వేదాంతపరంగా మంచి బైబిలు నిఘంటువులను మరియు స్పష్టత కోసం వ్యాఖ్యానాలను ఉపయోగించడానికి గొప్ప జాగ్రత్త తీసుకున్నాము, సాధ్యమైనమేర రిఫరెన్సులు ఇచ్చాము. వీటిలో చాలా నిర్వచనాలు

## స్వీయ పరీక్ష

మీరు బైబిలు సూత్రాలను అధ్యయనం చేస్తున్నప్పుడు, స్వీయ-పరిశీలన కోసం మరియు వ్యక్తిగత మెరుగుదలకు అవసరమయ్యే రంగాలను కనుగొనుటకు ఈ విభాగం సమయాన్ని ఇస్తుంది. ఆ మార్పులు చేయడానికి బలం మరియు జ్ఞానం కోసం, అంతర్దృష్టి, ఒప్పుకోలులను, మరియు ప్రార్థనలను ఒక జాబితా చేయడానికి స్థలం కేటాయించబడింది. శిష్యత్వం ప్రక్రియ యొక్క ఒక అంశం, వ్యక్తిగత జవాబుదారీతనం. మీరు మీ జీవిత భాగస్వామికి లేదా పిల్లలకు వ్యతిరేకంగా పాపం చేసినట్లు దేవుడు వెల్లడించినట్లయితే, మీ పాపాన్ని వారితో ఒప్పుకుని, క్షమించమని వారిని అడగండి. అలా చేయాలనీ వ్రాసుకోనప్పటికీ, దీనిని క్రమం తప్పకుండా సాధన చేయండి.

## కార్యాచరణ ప్రణాళిక

మీరు బైబిలు సూత్రాలను అధ్యయనం చేసిన తరువాత, కార్యాచరణ చేయాలని మరియు మీరు నేర్చుకున్న వాటిని మీ జీవితానికి అన్వయించమని సవాలు చేస్తుంది. నిజమైన శిష్యులుగా ఉండాలంటే మనం జ్ఞానంతో ఎదగాలని దేవుడు కోరుకోవడం మాత్రమే కాదు, మనం వాటి ప్రకారం జీవించాలాని కూడా ఆయన కోరుతున్నాడని మనం అర్థం చేసుకోవాలి.

## అనుబంధ వనరులు

దయచేసి చేతిపుస్తకం చివరిలో ఉన్న అనుబంధాల యొక్క ప్రయోజనాన్ని పొందండి. అవి మీ ఎదుగుదల కోసం అక్కడ పొందుపరచబడిఉన్నాయి మరియు మేము వాటిని చేతిపుస్తకం అంతటా సూచిస్తున్నాము. మీరు ఈ అద్భుతమైన ప్రయాణాన్ని ప్రారంభించే ముందు, దయచేసి అనుబంధం ఎ: సమర్పణ పత్రాన్ని పూరించండి.

## నాయకుని మార్గదర్శి

నాయకుని మార్గదర్శి , FDM.worldలో ఉచిత పరిచర్యలు డౌన్‌లోడ్‌ల క్రింద అందుబాటులో ఉంది. మా వెబ్‌సైట్‌లోని అన్ని ముఖ్యమైన సంగతులు శిష్యత్వం మీద దృష్టిని నిలుపుతాయి. మరియు ఉచితంగా అందిస్తాయి.

# పాఠము 1

# దేవుని మార్గంలో నడిపించడం

ఈ భూమి మీద మనుష్యులకు దేవుడు ఇచ్చిన బాధ్యతను బైబిలు "సంరక్షకుడు"గా లేదా "కాయువాడుగా" నిర్వచిస్తుంది (ఆదికాండము 2:15). పురుషులు ప్రత్యేకంగా నాయకులుగా ఉండుటకు, ఆయన హెచ్చరికలతో ప్రణాళిక ప్రకారం దైవిక పద్ధతిలో నడిపించుటకు పిలువబడ్డారు. ఈ విషయంలో పురుషుడిని ప్రోత్సహించుటలోను ధృవీకరించుటలోను సహాయకురాలిగా ఈ బాధ్యతలో కీలకమైన భాగం. దేవుడు నియమించిన దైవభక్తిగల నాయకుడిగా తన భర్త కావడానికి తన నిరంతర సహకారం అవసరమని అర్థం చేసుకోవడానికి, తన సహాయం చాలా అవసరమని భార్య నమ్మాలి. దైవభక్తిగల కుటుంబాన్ని నిర్మించేందుకు తన భర్తతో కలిసి పనిచేయడానికి భార్య దేవుని చేతిలో ఒక సాధనంగా ఉంటుంది.

భార్య, విజ్ఞాపనా ప్రార్థనలో శక్తి ఉంది అని గుర్తించాలి. నీ భర్త గురించి ఈ విషయాలు తెలుసుకోండి, తద్వారా మీరు అతని కోసం ప్రార్థనలో విజ్ఞాపన చేయవచ్చు. అయితే మీరు అతని "పరిశుద్ధాత్మ"గా మారి, నాయకుడిగా అతను ఏమి చేయాలో ప్రతిరోజూ అతనికి గుర్తు చేయడం మీపని కాదు. దానికి బదులుగా, అతని కొరకు ఎలా ప్రార్థించాలో తెలుసుకోవడానికి ఈ జ్ఞానాన్ని ఉపయోగించండి.

### కార్యచరణ ప్రణాళిక

భర్త, ఈ విషయంలో దేవునికి మీ నసమర్పణ వ్రాసి, నమ్మకంగా ఉండటానికి ఆయన కృప కొరకు దేవునికి ప్రార్థించాలి. భార్య, ఈ విషయంలో నీ భర్త కోసం విజ్ఞాపనా ప్రార్ధన చేయుటకు నీ నిబద్ధతను వ్రాయండి, నమ్మకంగా ఉండుటకు ఆయన కృప కొరకు దేవునిని అడగండి.

### పరిణతి చెందడానికి నైపుణ్యాలు

దేవుని వాక్యము మనము నేర్చుకోవడానికి సహకరించే దృష్టాంతాలతో నిండి ఉంది, అవి యేసు తన పరిచర్యలో తరచుగా ఉపయోగించారు. ఒక పిల్లవానికి డ్రైవింగ్ లైసెన్స్ పొందడంలో సహాయపడడం ఒక ఆశీర్వాదకరమైన బాధ్యతగా పరిగణించండి. మీరు జ్ఞాపకమును బట్టి చిరునవ్వు నవ్వవచ్చు, బహుశా అది పిల్లలకు సహాయము చేయడంలో విషయంలోకాని లేదా కొత్త డ్రైవర్‌గా మీ సొంత అనుభవాలను గుర్తుచేసుకొని గాని.

జీవితంలో పరిణతి సాధించుటకు అనేక నైపుణ్యాలు ఉన్నాయి, కొన్ని ఇతరులకన్నా మనకు సహజంగా ఉంటాయి. ఉదాహరణకు, కొంతమంది ఆత్మవిశ్వాసంతో, నైపుణ్యంతో డ్రైవింగ్‌ను చేస్తారు, మరికొందరు అంతగా కాదు.

నేను మోటార్ సైకిళ్లను ఎంతగానో ఆస్వాదిస్తున్నాను కాబట్టి, నా పెద్ద కుమారుడు నికోలస్‌కి నాలుగేళ్లు రాకముందే నాలుగు చక్రాల మోటార్ సైకిల్‌పై ఉండేవాడు. అతడు ఎక్సలెటోర్ నియంత్రణ యుక్తిని ప్రారంభంలోనే గ్రహించాడు, కాబట్టి కార్లు నడపడం, ట్రాఫిక్‌లో వెళ్ళడం, గుర్తులను చూపించడంలో, అన్నింటిలో అతడు సహజంగా ఉన్నాడు. నా కుమారుడు జస్టిన్ విషయం దీనికి భిన్నం. జస్టిన్ మోటార్ సైకిళ్లను ఇష్టపడలేదు, కాబట్టి అతడు డ్రైవర్ శిక్షణ పాఠశాలలో ప్రవేశించే సమయానికి అతడు అనుభవం లేనివాడు.
అతడు తన తల్లితో మొదటి డ్రైవింగ్ అభ్యాసం చేశాడు, అంతే అదే ఆమెతో చివరిది. ఆమె నాతో చెప్పింది, "హనీ, నేను ఇంకెప్పుడూ వాడితో వెళ్ళను."

## దైవికమైన నాయకత్వం

తరువాత ఇంటికి త్వరగా వచ్చి ఈ తర్భీదుకు జస్టిన్‌తో పాటు వెళ్లడం నా బాధ్యతగా మారింది. నేను అతనితో పాటు కారులో వెళ్ళిన సన్నివేశాన్ని అతను సరిగా కారు నడపని విధానాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. అతను మొదటిసారిగా చిన్న టయోటా టెర్సెలలో అనే కారు నడుపుతున్నపుడు, హైవే కి ఎక్కినప్పుడు, అతను గంటకు అరవై మైళ్ల వేగంతో వెళ్లడం నేను చూసినప్పుడు నేను నా జీవితాన్ని అతని చేతులలో పెడుతున్నానని గ్రహించాను.

"సరే, జస్టిన్, హైవే నుండి ప్రక్కకు వచ్చెయ్ అని చెప్పాను."

అతను వెంటనే వెనక భాగాన్ని చూసే అద్దంలోకి చూసాడు, అతని సిగ్నల్‌ను చూపించి, ఆ విధంగా లైను మార్చాడు.
''జస్టిన్! ఏంటి, ఏంటి, ఏమైంది? నువ్వు సరిగ్గా చూడలేదు!"

"అవును, నేను చూసాను," అని అతను జవాబిచ్చాడు, "నేను అతన్ని సూటిగా చూశాను."
"జస్టిన్, మీ భుజం మీద, మీ భుజం మీద చూడండి." అన్నాను.

''నేను చూడలేను నాన్న. నేను నా భుజాన్ని చూస్తే నేను ముందుకు చూడలేను, నేను అలా చేయలేను.'' అన్నాడు

జస్టిన్ చివరికి డ్రైవింగ్ లైసెన్స్ పొందాడు. అయితే అతను కారులో ఒంటరిగా బయలుదేరిన ప్రతిసారీ, అతను ప్రమాదానికి గురై భయంకరమైన ఫోన్ కాల్ అందుకోవాల్సి వస్తుందేమో అని నేను, నా భార్య ఆందోళన చెందేవారము. మొదటి కొన్ని నెలలు, అతను దూరంగా వెళ్లిన ప్రతిసారీ మేము అలా ఆందోళన చెందేవారము. జస్టిన్ ఎప్పుడూ ప్రమాదంలో గురికాలేదు — దేవునికి స్తుతి కలుగును గాక.

అయితే, అతను డ్రైవర్‌గా పనిచేసిన మొదటి కొన్ని నెలలలో, అతను కారు తాళాలను మూడుసార్లు కారులో లాక్ చేసాడు, చాలాసార్లు లైట్లు వెలిగించే ఉంచాడు, అందువల్ల బ్యాటరీ పూర్తిగా దిగిపోయింది. అతను సహాయం కోసం ఎవరిని పిలిచాడు ఊహించండి, కొన్నిసార్లు చాలా అర్ధరాత్రి సమయంలో? దేవుని కృపను బట్టి మేము ఎటువంటి తీవ్రమైన నష్టం లేకుండా అన్నింటిని అధిగమించాము.

అదే విధంగా, కొంతమంది పురుషులు తమ కుటుంబాన్ని ఇతరులకన్నా సులభంగా నడిపించే సూత్రాలను గ్రహించినట్లు కనిపిస్తారు. వ్యక్తిత్వం, వ్యక్తిగత అనుభవం ఈ సూత్రాలను గ్రహించే వ్యక్తి సామర్థ్యం మీద ప్రభావం చూపుతాయి. దేవుడు మనకు ఎలాంటి వ్యక్తిత్వాన్ని ఇచ్చినప్పటికీ, మనం క్రీస్తులో కొత్త సృష్టి అని జ్ఞాపకం ఉంచుకోవాలి (2 కొరింథీయులకు 5:17). మన వ్యక్తిగత అనుభవాలు దేవుడు తన పనిని మనలో, మన ద్వారా పూర్తి చేయకుండా ఆపలేవు. మన సొంత తిరుగుబాటు లేదా అవిశ్వాసం మాత్రమే దీనికి ఆటంకం కలిగిస్తుంది.

### దేవుడు ఏమని ఆలోచిస్తున్నాడు?

పురుషులారా, మన కుటుంబాలను నడిపించడానికి దేవుడు మనకిచ్చిన ఈ బాధ్యత మీకు కొత్త సమాచారంగా ఉండవచ్చేమో, లేదా ఈ బాధ్యత గురించి మీకు ఇప్పటికే తెలిసినప్పటికీ, నడిపించేవానిగా మిమ్మల్ని కూర్చోబెట్టడాన్ని దేవుడు ఎలా పరిగణించగలడని మీరు ప్రశ్నించవచ్చు. దేవుడు నాకు భార్యనిచ్చి ఆశీర్వదించినప్పుడు మరియు ముగ్గురు అందమైన పిల్లలను ఇచ్చి ఆశీర్వదించినప్పుడు నేను ఎవరినో నాకు గుర్తుంది. నా భార్య, నేను క్రొత్తగా నమ్మిన క్రైస్తవులం, ఆయన వాక్యం ప్రకారం ఒకరికొకరు ఎలా ఉండాలో తెలియదు, అయితే దేవుడు మా భవిష్యత్తును చూశాడు, మేము ఆయన వద్దకు వస్తామని తెలుసు.

మనం నయదార్ధంగా ఉన్నట్లయితే, ఈ బాధ్యతను కలిగి ఉండటం చాలా గొప్పది, భయపెట్టేది కూడా. అన్ని విధాలుగా మనకు తోడుగా ఉంటానని, దానిని ఎలా చేయాలో నేర్చుకోవడానికి అవసరమైన సమాచారమంతటిని, శక్తిని అందిస్తానని ఆయన వాగ్దానం చేస్తున్నందుకు దేవుణ్ణి స్తుతించండి. మనం పొరపాట్లు చేయాలని ఆయన ఆశిస్తాడు, వాటి ద్వారా నేర్చుకునే మలుపు గురించి తెలుసు. అయితే మనం ప్రతిరోజూ ఆయనలో, ఆయన వాక్యంలో నిలిచి ఉంటే మనం దానిని చేయగలమని ఆయనకు తెలుసు.

దేవునికి మన బలహీనతలు, భయాలు, మన గురించి అంతా తెలుసు, మనం అజ్ఞానంగా ఉన్నప్పుడు కూడా. మనం ఎప్పటికీ నేర్చుకోలేమని ఆయన ఆలోచించడం లేదు, ఎందుకంటే ఆయన సహాయం చేయడానికి ఉన్నాడు. చాలా మంది మగవాళ్ళలాగే, నేను ఎప్పటికైనా నేర్చుకుంటానా అని ఆలోచిస్తూ, ఆ విధంగా గ్రహించటంలో చాలా కష్టపడ్డాను, ఎందుకంటే నేను క్రీస్తులో నేనేమైయున్ననో అని గ్రహించే దానికంటే, క్రీస్తుకు వేరుగా ఉండి ఆలోచించేవాడిని.

కీర్తనలు 139:1-18 దేవునికి మన గురించి అన్నీ తెలుసునని వెల్లడిస్తోంది: మన బాధలు, ఇతరుల పట్ల ద్వేషాలు, కామం, స్వార్థం, మన తల్లిదండ్రుల తప్పులు మనపై చూపే ప్రభావాలు కూడా ఆయనకు తెలుసు. ఆయనకు మన గూర్చి మొదటి నుండి అంతా తెలుసు ఇప్పటికీ

మనకోరకైన క్రీస్తు యొక్క త్యాగం ద్వారా "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" అని చెపుతున్నాడు. అదేరీతిగా, దేవుడు నిన్ను పిలిచి, అభిషేకించి, నీ కుటుంబ నాయకత్వంతో నిన్ను నమ్ముతున్నాడు. ఇప్పుడు, నీవు ఆయనను విశ్వసించడం నేర్చుకోవాలి.

**మీ తలవెండ్రుకలన్నియు లెక్కింపబడియున్నవి. (మత్తయి 10:30)**

దేవుడు నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాడు, ఆయన ప్రతి వ్యక్తి గురించి అంత సన్నిహిత జ్ఞానాన్ని కలిగి ఉన్నాడు, ఆయనకు మీ తలపై ఉన్న వెంట్రుకల సంఖ్య కూడా తెలుసు. (మనలో కొందరికి, ఆ పని కాలక్రమేణా సులువవుతోంది!) దేవునికి మనగుర్చి పూర్తిగా తెలుసు. రెండవ తిమోతి 1:9 దేవుడు "మన క్రియలనుబట్టి కాక తన స్వకీయ సంకల్పమును బట్టియు, అనాదికాలముననే క్రీస్తుయేసునందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసను మన రక్షకుని ప్రత్యక్షతవలన బయలుపరచబడి నదియునైన తన కృపనుబట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను. ఆ క్రీస్తుయేసు, మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను సువార్తవలన వెలుగులోనికి తెచ్చెను.." దిగువన ఉన్న ఖాళీలను పూరించండి.

మనలను ____________________ పిలుపుతో పిలిచాడు, మన _____________________ ప్రకారం కాదు,

అయితే ______________________సొంత ప్రకారం మరియు _______________________.

కృప అనేది దేవుడు మనకు ఇచ్చిన శక్తి, ఇది ఆయన మిమ్మల్ని పిలిచిన ఏపనినైనా చేయడానికి ఆయన ఇచ్చు దైవశక్తి, అనగా మీ కుటుంబాన్ని నడిపించడంతో సహా.

ప్రభువైన యేసు సిలువపై మరణించినప్పుడు, అది మీరు చేసే ప్రతిదాని విషయమై లేదా మనమేమై ఉన్నదాని విషయం, అది మంచి, చెడు, వికారంగా ఉన్నా కూడా. రెండవ కొరింథీయులు 5:17 ఇలా చెపుతుంది., ‘‘కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను’’. మీరు విమోచించబడ్డారు, ఆయనలో ఒక కొత్త సృష్టి అయున్నారు. మనం చేయవలసినదంతా అడగడం, వెతకడం, నమ్మడం, ఆయన చేయసినది స్వీకరించడం మాత్రమే, అది మనదే.

ఎఫెసీయుల పత్రికలో దేవుడు మనలను ఎన్నుకున్నాడని, మనలను తన వద్దకు పిలుచుకున్నాడని, క్రీస్తులో అనుగ్రహించిన రక్షణ పొందాలని మనం ఎంచుకున్నప్పుడు మనల్ని పవిత్రులుగా, పాపం లేనివారిగా చూస్తాడని మనం నేర్చుకుంటాము (ఎఫెసీయులకు 1:4-7). మన పిలుపు పవిత్రమైనది, దేవునికి మహిమ తీసుకురావడానికి (6వ వచనం) మన జీవితంలోని ప్రతి విషయంలో ఆయన చిత్తాన్ని నెరవేర్చడానికి రూపొందించబడినాము (ఎఫెసీయులకు 2:10).

ఈ పిలుపు మన మంచి పనులు లేదా సామర్థ్యంపై ఆధారపడి ఉండదు (ఎఫెసీయులకు 2:8-9), లేదా మనము పిలవబడినది మనకు ఉత్తమ తల్లిదండ్రులు ఉన్నారని, "ఘోరమైన" పాపాలు చేయలేదు అని, ధనవంతులు లేదా పేదవారు లేదా మరేదైనా మానవ కారణం బట్టి కాదు. పిలుపు అనేది దేవుని ఆలోచన, ఆయన అభిషేకం ద్వారా క్రియ చేయబడుతుంది.

మీరు పుట్టినప్పుడే, దేవుడు మీ పూర్తి జీవితాన్ని చూశాడు, కాబట్టి మీ జీవితంలోని ప్రతి సంఘటన ముందుగా అనగా మీ వివాహం, మీ పిల్లల పుట్టుకతో సహా నిర్ణయించబడిందని చెప్పవచ్చు. ఆయన మనలను పిలిచాడని, అభిషేకించాడని, తన చిత్తానుసారం గొప్ప పనులు చేయడానికి మనకు సహాయం చేస్తాడని జ్ఞాపకము చేసుకొంటూ మనమందరం యెడతెగక, ప్రతిరోజూ, మన బాధ్యతను శాశ్వతమైన దృక్కోణం నుండి చూడాలని దేవుడు కోరుకుంటున్నాడు, (2 పేతురు 1:1-4).

**లోతుగా తవ్వు**

దేవుడు చేసిన వాటిని, ఆయన ఇచ్చిన వాగ్దానాలను వివరించండి. మీ ప్రతిస్పందన ఎలా ఉండాలి?

"మిమ్మును పిలిచిన వాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులైయుండుడి. (1 పేతురు 1:16)

దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమునుబట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు.(ఎఫేసియులకు 1:12)

దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. (రోమా 8:28)

**దేవుడు మిమ్మును పిలిచాడని నమ్ముతారా?**

మీరు సర్వశక్తిమంతుడైన దేవుడు తన ఉద్దేశాలను నేరవర్చడానికి మిమ్మును పిలిచాడని నమ్మకుండ మిమ్మును ఏ సందేహాలు, ఏ భయాలు, సాతాను మీతో చెప్పిన ఏ అబద్ధం ఆటంకపరుస్తుంది? దేవుడు అబద్ధమాడు వాడు కాదు.

నేను మొదట నా నాయకత్వ పాత్ర గురించి తెలుసుకున్నప్పుడు, నేను లేఖనాలను అధ్యయనం చేసి నా భార్య, పిల్లల విషయమై దేవుడు నన్నేమి చేయమంటున్నాడని గ్రహించాను. "దేవా, నేను అలా చేయలేను." అని నేనన్నాను. ఆయన నవ్వుతున్నట్లు నేను ఊహించగలను, "ఓహ్, నిజంగా, క్రెయిగ్? నాకు నువ్వు తెలియనట్లా? నీవు దీనిని నీ సొంతగా చేయలేవని నాకు తెలుసు."

ఆయన కృపను బట్టియే నేను జీవితంలో ఏదైనా సరిగ్గా చేయగలుగుతున్నాను. అయితే "నేను పేదవాడిని. నేను ఏమీ చేయలేను." అనే ఆ స్థితిలోనే జీవించలేను నేను దేవుని బిడ్డనని జ్ఞాపకం ఉంచుకోవాలి. నేను నీతియందు నడుచుటకు, ఆయన చిత్తాన్ని ప్రతి విషయంలో నెరవేర్చుటకు దేవునిచేత పిలవబడ్డాను, అభిషేకించబడ్డాను. దీనికి మినహాయింపులు లేవు.

నేను భర్తగా, తరవాత తండ్రిగా ప్రారంభించినప్పుడు, నాలో ఏ మంచి లేదు, దేవునితో సంబంధం కలిగి యుండుటకు ఆయన కోరుకోనినది నా దగ్గర ఏమి లేదు. అయితే ఆయన ప్రేమనుబట్టి, కృపనుబట్టి క్రీస్తులో నాకు సమస్తము అందుబాటులో ఉన్నాయని నాకు తెలుసు. నేను ఆయన వాక్యాన్ని పరిశీలించి, ఆయన నన్ను పిలిచాడని, నన్ను అభిషేకించాడని, నాకు కావలసినదంతా ఇస్తాడని నమ్మవలసి వచ్చింది. మనము సందేహించలేము. మనము భయపడనక్కరలేదు.

**లోతుగా తవ్వు**

**దేవుడు మీ కోసం ఏమి చేస్తానని వాగ్దానం చేస్తున్నాడో గుర్తించండి.**

మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మీరు నిరపరాధులై యుండునట్లు అంతమువరకు ఆయన మిమ్మును స్థిరపరచును. (1 కొరింథీ 1:8)

భక్తిహీనుల బాహువులు విరువబడును నీతిమంతులకు యెహోవాయే సంరక్షకుడు(కీర్తనలు 37:17)

అందుకునా కృప నీకు చాలును, బలహీనతయందు నాశక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను. కాగా క్రీస్తు శక్తి నామీద నిలిచియుండు నిమిత్తము, విశేషముగా నా బలహీనతలయందే బహు సంతోషముగా అతిశయపడుదును. (2 కొరింథీ 12:9)

మీలో ఈ సత్‌క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను. (ఫిలిప్పీ 1:6)

ఆత్మవిశ్వాసంతో అంటే "మీ అంతరంగంలో నిశ్చయత, నిశ్చయాభిప్రాయం"తో ఉండటం. ఇది దేవుని నిజమైన, సంపూర్ణమైన వాగ్దానం. ఆయన మీలో తన పనిని పూర్తి చేస్తాడు. దేవుడు మన ద్వారా ఏమి చేయాలని కోరుకుంటున్నాడో, మనం ఆయనపై నమ్మకం ఉంచితే, ఆయన మనలో చేస్తాడు.

## సందేహించవద్దు

మీరు అతని వాగ్దానాలను అనుమానించినట్లయితే, దేవుడు మిమ్మల్ని పిలిచిన భర్తగా, తండ్రిగా అవ్వలేరు.

అందుకు యేసు వారితో ఇట్లనెను మీరు దేవునియందు విశ్వాసముంచుడి. ఎవడైనను ఈ కొండను చూచినీవు ఎత్తబడి సముద్రములో పడవేయబడు మని చెప్పి, తన మనస్సులో సందే హింపక తాను చెప్పినది జరుగునని నమ్మినయెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొందియున్నామని నమ్ముడి; అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను. (మార్కు 11:22–24)

---

---

---

ఇది సుసంపన్నత సిద్ధాంతం కాదు. "దేవా, నేను మెర్సిడెస్ కారు ఉహించుకుంటున్న. "అది నాదవుతుంది అని చెపుతున్నాను" దీని అర్థం విశ్వాసంతో ప్రార్థించడము, ఆయన తన వాక్యంలో వాగ్దానం చేసిన ఏవిషయమైన దేవుణ్ణి అడగడం.

అతను మిమ్మల్ని పరిశుద్ధులుగా ఉండుటకు పిలిచాడు (1 పేతురు 1:15); క్రీస్తు సంఘమును ప్రేమించినట్లు మీరు మీ భార్యను నడిపించడానికి (ఎఫెసీయులకు 5:23); ప్రేమించడానికి, ఇష్టపడడానికి మరియు పోషించడానికి పిలువబడ్డారు(ఎఫెసీయులకు 5:25, 29). ఆయన వాక్యము ప్రకారం మీ పిల్లలను పెంచమని మిమ్మల్ని పిలిచాడు (ఎఫెసీయులకు 6:4).

మీరు ఈ వచనాలను చూసినప్పుడు, ఆయనకు ఇలా మొరపెట్టండి, "అయ్యో, దేవా, నేను చేయలేను! అయితే నాకు కావాలి. నేను దీని నిమిత్తము ప్రార్థిస్తున్నాను, నేను నమ్ముతున్నాను, నన్ను మార్చమని అడుగుతున్నాను. నాకు నీ వాగ్దానాలు కావాలి. నేను పవిత్రంగా ఉండాలని కోరుకుంటున్నాను, మీరు కోరుకునే భర్తగా, తండ్రిగా ఉండాలనుకుంటున్నాను. దేవా, దయచేసి నా కుటుంబాన్ని ఎలా ప్రేమించాలో, పర్యవేక్షించాలో, నడిపించాలో నాకు నేర్పించు.

దేవుడు ఈ విధంగా సమాధానం చెప్పడు: "సరే, నాకు తెలియదు. నీవు ఒక రకమైన గూఫ్‌బాల్. నీవు ఈ తప్పు చేశావు, నేను నీకు సహాయం చేయాలనుకుంటున్నానో లేదో నాకు ఖచ్చితంగా తెలియదు."(అని దేవుడు చెప్పడు). ఆయన నీ భార్యను, నీ ప్రతి బిడ్డను నీ ఎన్నడూ ప్రేమించలేనంత ఆయన ప్రేమిస్తున్నాడు. దేవుడు నీకోసం ఎదురుచూస్తూ, "ఓహ్, దయచేసి నన్నడుగు, నేను నా ఆశీర్వాదాలను మీకు కుమ్మరించగలను" అని వేడుకుంటున్నాడు." ఆయన తన ప్రేమను, కృపను నీ ద్వారా నీ కుటుంబానికి కుమ్మరించాలని ఆయన కోరుకుంటున్నారు.

క్రెయిగ్ కాస్టర్, నేను వివాహం చేసుకున్నప్పుడు ఎలా ఉన్నానో అదే విధంగా ఉండాలని దేవుడు కోరుకోలేదు. ఆయన ప్రతి బలహీనతను చూశాడు, అయితే వైవాహిక జీవితంలో దేవుని ఉద్దేశాలలో ఒకటి ఏమనగా యేసు క్రీస్తు స్వారూప్యంలోకి మనం వ్యక్తిగత రూపాంతరం చెందాలన్నది (రోమా 8:29). నేను విఫలమైనప్పుడు, దేవుడు నాలో ఇంకా పని చేస్తున్నాడని, నా విజయానికి ఒక ప్రణాళిక ఉందని నేను నమ్మవలసి వచ్చింది.

దేవుని యందు నమ్మిక యుంచడం ద్వారా, నాకు ప్రార్థించే దృడవిశ్వాసం ఉంది, నన్ను మార్చమని, విజయం సాధించుటకు సామర్థ్యాన్ని ఇవ్వమని దేవుడిని అడుగుతున్నాను. దేవుడు నన్ను పిలిచి అభిషేకించి, "ఇది నీ బహుమతి, క్రైయిగ్, ఇది నీ విషయమై నా చిత్తము" అని చెపుతున్నాడు. ఆ బహుమతిని నమ్మకూడదని, ఆయనను విశ్వసించకూడదని నేను ఎప్పుడైనా ఎంచుకోవచ్చు.

ఇది నిరంతర ప్రక్రియ. నేను ఎల్లప్పుడూ ఏది మంచిగా చేయలేదు. నేను చేసిన తెలివితక్కువ పనుల గురించి, నా కొడుకు నికోలస్ యొక్క కొన్ని మూర్ఖపు చర్యల గురించి మాట్లాడటం వల్ల మా ఇంటిలో కడుపుబ్బ నవ్వుకునేందుకు అవకాశం వచ్చినందుకు దేవునికి స్తోత్రం.

# పాఠం 2

# దేవుని వాగ్దానాలను నమ్మండి

మనం ఖచ్చితంగా నమ్మాలి. పురుషులారా, మీ కుటుంబానికి నాయకుడిగా, పర్యవేక్షకుడిగా ఉండడానికి దేవుని వాగ్దానాలను విశ్వసించడం, మీరు గతంలో ఏమై ఉన్ననూ, మీ సొంత విధానాలను విడిచిపెట్టి, ప్రతిరోజూ ఆయనలో, ఆయన వాక్యంలో జీవించడం కీలకమైనది.

అప్పుడు యేసు తన శిష్యులను చూచిఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల, తన్నుతాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను. (మత్తయి 16:24)

---

---

---

తిరస్కరించడం అంటే కేవలం మన పాత అలవాట్లను మరియు వైఖరులను సూచించడం కాదు. క్రీస్తు నుండి వేరుగా ఉన్న మనం ఎవరిమై యున్నామో అనే దానిని తిరస్కరించడం కూడా దీని అర్ధంలో భాగమే. ది బిలీవర్స్ బైబిల్ కామెంటరీ ఇలా చెపుతోంది, "స్వయం ను తిరస్కరించడం అనేది స్వీయ-తిరస్కరణతో సమానం కాదు; దాని అర్ధం పూర్తిగా అతని నియంత్రణకు లొంగిపోవడమే, స్వీయ హక్కులు లేవు." 1 క్రీస్తు ఇప్పుడు మనలను తన సొంతానికి కలిగి ఉన్నాడు మరియు మన జీవితాల కోసం ఆయన ఉద్దేశాలు మరియు ప్రణాళికల గురించి మనం శ్రద్ధ వహించాలి.

క్రీస్తు నుండి వేరుగా నేనేమై ఉన్నానో నేను గ్రహిస్తున్నప్పుడు, నేను సంవత్సరాలుగా ఆశ్చర్య పోయాను. నేను వాక్యం లోని సత్యాలను అనగా "నువ్వు (ఈ రీతిగ) చేయని పక్షంలో నువ్వు నా శిష్యుడు కాలేవు . . ." లేదా "ఒక శిష్యుడు ఇలా చేస్తాడు. . . ," అనేవి అధ్యయనం చేసినప్పుడు వాటిని నాకు ఎప్పుడూ అన్వయించుకోలేదు. అవి శిష్యుల గురించి మాట్లాడినప్పుడు, అవి ఇతరులకు సూచిస్తున్నాయని నేను అనుకున్నాను. అయితే ఈ వచనాలు మనందరికీ వర్తిస్తాయి.

స్త్రీలారా మీ భర్త నాయకుడిగా అవుతాడు అన్నవిషయములో, కొన్నిసార్లు మీ భర్త యొక్క గత తప్పిదాలను బట్టి దేవుడు మీ భర్తలోను, భర్త ద్వారా ఏమి చేస్తాడు అని ఆయన వాగ్దానాల మీద మీకు కలుగుతుంది. అయితే గుర్తుంచుకోండి, ఆయన ఏమి చేయగలడు అనే దాని విషయంలో దేవునిపై మీ నమ్మకాన్ని ఉంచడం గురించి ఇక్కడ మాట్లాడుతున్నాము. ప్రార్ధన ద్వారా, ప్రోత్సాహకరమైన మాటల ద్వారా మీ భర్తకు న్యాయవాదిగా ఉండటానికి ఇది ఒక ఎంపిక. మీరు అలా ఉండాలని దేవుని కృపను వేడుకుంటే, ఆయన దానిని చేస్తాడు.

**లోతుగా తవ్వు**

**క్రీస్తులో మీరు ఏమై ఉన్నారో, దేవుడు మీ కోసం ఏమి చేసాడో, మీ ప్రతిస్పందన ఎలా ఉండాలో వివరించండి.**

**కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను; (2 కొరింథీ 5:17)**

---

---

---

**సహోదరులారా, నేనిదివరకే పట్టుకొని యున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు. క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాను. (ఫిలిప్పీ 3:13—14)**

---

---

---

**పురుషులారా, మనం ‘‘సరే, నేను దానికి సరిపోను. నేను చాలా సంవత్సరాలుగా నేను ప్రయత్నించాను, ఓడిపోయాను" అని చెప్పుటకు శోధించబడతాము. అయితే దేవుడు ఇలా అంటున్నాడు, ‘‘నీవు నీ మీద నుండి దృష్టి తీసివేసి, క్రీస్తునందు నీవు ఏమై ఉండగలవో దాని మీద దృష్టి ఉంచుము.’’ బైబిలు మిమ్మల్ని నూతన సృష్టి అని పిలుస్తుంది, మీ కుటుంబాన్ని నడిపించడానికి, పర్యవేక్షించడానికి దేవుడు మిమ్ములను పిలిచాడు, అభిషేకించాడు. మీరు దానిని నమ్మి, మార్పుపొందడానికి ఇష్టపడినట్లయితే, మీ జీవితం ఎప్పటికీ ఒకేలా ఉండదు. యేసుక్రీస్తులో మనలను ఎన్నుకున్న మన దేవుడు అన్ని పనులను చేయగలాడు, ఆయన మన ముందు ఉన్న పనిని నెరవేర్చడానికి కావలసినవన్నీ ఇస్తానని వాగ్దానం చేస్తున్నాడు, పురుషులుగా, మన భార్యల, పిల్లల యొక్క పర్యవేక్షకులుగా దేవుడు మనకు ఇచ్చిన ప్రతి ఉపదేశమును నెరవేర్చగల సామర్థ్యాన్ని దేవుడు మనకు ఇస్తాడు. అలా జరగకుండా ఆపగలిగేది మనమే.**

**మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోకవిషయములలో ఆత్మసంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను. ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకుకీర్తికలుగునట్లు...(ఎఫెసీ1:3—4)**

---

---

---

**మన పరిశుద్ధత, ఆశీర్వాదాలన్నీ యేసుక్రీస్తులో ఉన్నాయని మనం జ్ఞాపకం ఉంచుకోవాలి. దైవికమైన నాయకులుగా ఉండడం అంటే, మనలో ఉన్న ఆయన పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మనం యేసులా మారాలని కోరుకొనుట.(ఎఫెసీయులకు 1:13, 19).**

కౌన్సెలింగ్‌కు వచ్చే పురుషులు అన్ని రకాల దృక్పథాలు కలిగి ఉంటారు. ఒక వ్యక్తి, ‘‘సరే, నేను పాపం చేస్తున్నాను. అందరూ పాపం చేస్తున్నారు." అని అన్నాడు. అతను తన గూర్చి నాకు చెప్పడం ప్రారంభించాడు, నేను అడిగాను "నువ్వు క్షమించమని నీ భార్యతో చెప్పావా?", దానికి అతను బదులు ఇలా ఇచ్చాడు, "లేదు, ఆమె కూడా తప్పు చేస్తుంది." అతడు ఎలాంటి నాయకుడు?

కాబట్టి మీరు భోజనముచేసినను పానము చేసినను మీరేమి చేసినను సమస్తమును దేవుని మహిమకొరకు చేయుడి. (1 కొరింథీ 10:31)

మన గృహాలలో-మన భార్యల, పిల్లల ముందు దేవుణ్ణి మహిమపరచడం అనేది మన ప్రవర్తనకు ప్రమాణంగా ఉండాలి. మనం దానిని కోరుకోవాలి. మనం దానిని ఆకాంక్షించాలి. సాకులు చెప్పకూడదు. ప్రతి రోజు మీరు ఒక ఎంపిక, సమర్పణ చేయవలసి ఉంటుంది.

**వాస్తవ అంశం**

మహిమపరచడం-ప్రతిబింబించడం, గౌరవించడం, స్తుతించడం, గౌరవనీయమైన స్థానంలో ఉంచడం ద్వారా గౌరవం లేదా గౌరవం ఇవ్వడం.

**మీరు ఇలా ప్రార్థన చేయవచ్చు:**

దేవా, నా ప్రవర్తన, అది బయటకు కనబడేదైనా, కనిపించనిదైనా, నిన్ను మహిమపరచాలని నేను కోరుకుంటున్నాను. అది అలా జరగకపోతే, పరిశుద్ధాత్మతో దానిని గూర్చి ఒప్పించమని నేను అడుగుతున్నాను. ముఖ్యంగా నా జీవితంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తులు, నా భార్య, నా పిల్లల ముందు నేను దానిని చేయనప్పుడు. దేవా, వారి వద్దకు వెళ్లి క్షమించమని అడగడానికి నాకు దీనమనసును ఇవ్వమని అడుగుచున్నాను. నిన్ను ఘనపరచుటకు నాకు సహాయం చేయమని యేసు నామమున అడుగుతున్నాను. ఆమెన్.

దేవుడు నన్ను ఎప్పుడూ నిరాశపరచలేదు. ఆయన కొన్ని విషయాలతో వ్యవహరించమని నాకు చెప్పినప్పుడు నేను ఆయనతో కొన్ని సుదీర్ఘ వాదనలు చేసాను.

ఆయన మీ మాట వింటాడు. ఆయన ఓపికగా ఉంటాడు. ఆయన మీతో మాట్లాడటానికి మీరు సమయం ఇస్తే ఆయన వెనుకడుగు వేయనివాడు. మీ మౌన ధ్యాన సమయంలో ఆయన ఒడిలోకి ప్రాకు, ఆయన వాక్యాన్ని అనుసరించే కృపను, శక్తిని మీకు ఇస్తాడు.

విలువపెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి. (1 కొరింథీ 6:20)

స్వీయ పరీక్ష 1

మీ హృదయాన్ని పరీక్షించమని ప్రభువును అడగండి. ఆయన వాగ్దానాలను మీరు ఎక్కడ సందేహించారో చూపించమని ఆయనను అడగండి. మీ అవిశ్వాసాన్ని ఒప్పుకోండి- నిర్దిష్టంగా,అనగా ఏయే విషయాలలో సందేహించారో ఒప్పుకోండి. ఈ విషయాలలో ఆయన వాగ్దానాలను నమ్మడానికి, విశ్వసించటానికి మరిఎక్కువ విశ్వాసం కోసం ఆయనను అడగండి.

**మీ ప్రార్థనను ఇక్కడ వ్రాయండి.**

---

---

---

## దేవునికి ప్రాతినిధ్యం వహించడం

నీ భార్యా పిల్లలు నిన్ను చూసినప్పుడు దేవుని వైఖరిని, ప్రవర్తనను ప్రతిబింబించే వ్యక్తిని మీలో చూస్తున్నారా ? మళ్ళీ, అదే మన లక్ష్యం, మన వైఫల్యానికి మనమే ఎప్పటికీ సాకులు చెప్పలేము. దానిని ప్రభువు దగ్గరకు తీసుకెళ్లండి ఆయన ఒప్పుకోండి.

దైవభక్తిగల నాయకుడిగా ఉండాలంటే, మీరు మొదట దేవుని అనుచరులుగా ఉండాలి, ఆయనను మహిమపరచుటలో శ్రద్ధ కలిగి ఉండాలి. తరచుగా మిమ్మల్ని మీరు పరీక్షించుకోండి. నేను దేవుని స్వభావాన్ని ప్రతిబింబిస్తున్నానా? అది ఎలా ఉంటుందో నాకు తెలుసా?

చాలా మంది క్రైస్తవ పురుషులు క్రీస్తును పోలి ఉండుట విషయంలో లేదా వైవాహిక జీవితము మనలను పరిశుద్ధ పరచే ప్రక్రియలో భాగమని నమ్మడంలో చాల నిర్లక్ష వైఖరిని కలిగి ఉంటారు. ఒక యువకుడు "మనమందరం పాపం చేస్తాము. రండి, నేను పరిపూర్ణంగా ఉండగలనా? " అన్న అతను తన పాపం విషయమై మూర్ఖుడిగా ఉంటూ, తన భార్య పట్ల అగౌరవంగా ఉన్నాడు. మనలో ఆ దృక్పథం ఉంటే, మనం దేవుని పిలుపుకు స్పందించుట లేదు.

ఎప్పుడైనా మీకు మీరే ఇలా చెప్పుకుంటే, "నేను చెడ్డవాడిని కాదు, ఎవరినీ చంపలేదు, ధూమపానం మానేసాను, ఎక్కువగా తాగను, ఎప్పుడూ తాగుతూనే ఉండను. మీకు తెలుసా, నేను మంచి వాడను!" అలాగైతే మీరు పతన మార్గంలో ఉన్నారు. మీరు మీ గృహములో నిజమైన సంతోషాన్ని, సంతృప్తి ఎప్పటికీ పొందలేరు, అదేరీతిగా మీ భార్యబిడ్డలు కూడా పొందలేరు.

## స్వీయ పరీక్ష 2

భర్తగా మీరు మీ కుటుంబంలో ఆయనను మహిమపరచని విషయాలు వెల్లడించమని దేవుడిని అడగండి. వాటిని ఇక్కడ వ్రాసి, ప్రతిదాని విషయంలో దేవున్ని క్షమాపణ అడగండి. తరవాత కుటుంబ సభ్యులను క్షమాపణ అడగండి.
భార్యగా, మీ భర్త కోసం ప్రార్థనలో విజ్ఞాపన ఎలా చేస్తున్నారు? దేవుణ్ణి విశ్వసించడానికి మరియు దేవుడు మిమ్మల్ని కోరే సహాయకుడిగా ఉండటానికి మీ ప్రశంసల నివేదిక లేదా ఒప్పుకోలు రాయండి. మీ స్తుతి నివేదిక రాయండి, లేదా దేవుని నమ్మునట్లు మరియు దేవుడు మీరు ఉండాలని కోరుకునే సహాయకురాలిగా ఉండుట సమర్పణ కలిగి ఉండునట్లు ఒక ఒడంబడిక పత్రం రాయండి.

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

**సాకులు వద్దు**

పద్నాలుగు సంవత్సరాల క్రితం నేను కౌన్సెలింగ్ చేసిన ఒక వ్యక్తితో భోజనం చేసాను, నేను అతనిని చేయమని చెప్పినదానిని అతను అనుసరించలేదని తెలుసుకున్నాను.

అతను ఇప్పుడు తన గజిబిజిగా, సంతోషంలేని జీవితాన్ని ఎలా పరిష్కరించుకోవాలో మళ్లీ సలహా అడుగుతున్నాడు. నేను అతనితో అన్నాను, " నా మంత్రదండం తీసి నీ మీద ఊపాలని అనుకుంటున్నావా? నేను మీకు చెప్పిన ఒక పనిని కూడ చేయలేదు, ప్రతిసారీ నీవు ఒక సాకు చెప్పావు. నీ గర్వము, నీ పాపము ఇప్పుడు అంత మంచి సహవాసంలో ఉన్నాయా?"

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

అతను విడాకులు తీసుకున్నాడు, అతను పద్దెనిమిది నెలలుగా అతని ఇద్దరు పిల్లలను చూడలేదు. ఈ వ్యక్తికి దేవుడు చెప్పినట్లు ఎందుకు చేయడు అనేదానికి ప్రపంచంలోని ప్రతి కారణం చూపిస్తాడు. దేవుని పిలుపును, అభిషేకాన్ని విస్మరించడానికి ఏదైనా యోగ్యమైన కారణం ఉందా? సాకులు వద్దు. మీరు మాత్రమే దేవుని ఆహ్వానాలను తిరస్కరించగలరు. తద్వారా ఆశీర్వాదము, ఆనందానికి బదులుగా విషాదమును బాధను అనుసరించేది.

మనమందరం ఇలా చెప్పాలని ఎంచుకోవచ్చు, "నేను దీనిని చేయకూడదనుకుంటున్నాను. ఇది పని చేస్తుందని నేను నమ్మను. దీనికి చాలా శ్రమ అవసరం."

దేవుడు మొదటిసారిగా నన్ను సంపూర్ణ పరిచర్యకు పురికొల్పుటకు ప్రారంభించినప్పుడు, అది ప్రజల ముందు మాట్లాడటం అని నేను గ్రహించి, నేను ఇలా అన్నాను, "లేదు దేవా నేను అలా చేయడం లేదు. నేను బోధించను, నేను ప్రజల ముందు నిలబడను, నేను ఖచ్చితంగా ప్రజల ముందు చదవబోను. అయితే నీ కోసం ఇంకేమైనా చేస్తాను."

ఆయన నన్ను ప్రోద్బలం చేస్తూన్నాడు. ఆయన వెనుదిరుగక నన్ను ప్రోత్సహించాడు. చివరికి, "సరే, దేవా నీవు నన్ను చేయమని పిలుస్తున్నావని నేను నిజంగా నమ్ముతున్నాను" అని నేను చెప్పినప్పుడు, దేవుడు నా ద్వారా ఏమి చేయగలడో నాకు చూపించడం ప్రారంభించాడు. నేను చివరకు మనసు మార్చుకొని, పరిచర్యలో ఆయన పిలుపును, ఆయన అభిషేకము నమ్మాలని నిర్ణయించుకున్నాను. అయితే నా భార్యబిడ్డలకు దైవికమైన నాయకుడిగా ఉండాలన్న ఆయన మొదటి పరిచర్యకు నన్ను నేను అప్పగించుకొనే వరకు ఆ పరిచర్య జరగలేదు. నేను దేవుని చిత్తానికి లొంగిపోయాను, ఆయన వాగ్దానాలన్నీ నాకు ఉన్నాయని విశ్వసించాను.

# పాఠం 3

# ప్రతీ దినం దేవుణ్ణి విశ్వసించడం

భార్యాభర్తలు వారి జీవితాలలోని అన్ని విషయాలలో దేవుని పిలుపును, ఎన్నికను నమ్మవలసిన అవసరం ఉన్నది. ఆయన సత్యములలో నడచుటకు కృపను మనకు అవసరమైనవన్నీ ఇస్తానని వాగ్దానం చేస్తున్నాడు. మనం ప్రతిరోజూ ఆయనకు ఎలా విధేయత చూపించాలో, ఆయనలో ఎలా నివసించాలో నేర్చుకోవాదం మన భాగం.

## దేవుని వాగ్దానాలను నమ్మండి

దేవుని సకల ఆశీర్వాదములు యేసుక్రీస్తుపై మనకున్న విశ్వాసం ద్వారా వస్తుందని మనం జ్ఞాపకం ఉంచుకోవాలి. మనము మరింత ఎక్కువగా ఆయన కుమారుని స్వరూపంలోకి రూపాంతరం చెందాలన్నది తండ్రి యొక్క ప్రధానమైన సంకల్పం.

## దేవుడు ఈ వాగ్దానం చేస్తున్నాడు:

ఆ మహిమ గుణాతిశయములనుబట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లువాటినిఅనుగ్రహించెను(2పేతురు1:4)

___

___

___

## విశ్వాసంతో దేవుణ్ణి అడగండి:

మీలో ఎవనికైనను జ్ఞానము కొదువగా ఉన్నయెడల అతడు దేవుని అడుగవలెను, అప్పుడది అతనికి అనుగ్ర హింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగ దయచేయువాడు.అయితే అతడు ఏమాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను; సందేహించువాడు గాలిచేత రేపబడి యెగిరిపడు సముద్ర తరంగమును పోలియుండును.అట్టి మనుష్యుడు ద్విమనస్కుడై, తన సమస్త మార్గములయందు అస్థిరుడు గనుక ప్రభువువలన తనకేమైనను దొరుకునని తలంచు కొనరాదు. (యాకోబు 1:5—8)

## పరివర్తనను చూడండి:

ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను (రోమా 8:29)

## యేసులా ఉండండి

దేవునితో ఏకమనస్సు కలిగి ఉండాలనే కోరిక, దాని కోసం ప్రార్థించండి, దీనికి ప్రాధాన్యత నివ్వండి. ఈ పునాది మీదే మిగతావన్నీ నిర్మించబడతాయి. ప్రతిరోజూ దేవుని ఒడిలోకి ప్రాకుటకు ఎంచుకోండి, ఆయన వాక్యంలో నిలిచి ఉండండి, ఆయనతో ఒంటరిగా కొంత సమయం గడపండి. ప్రార్థనా దృక్పథంతో, మీరు ఆయనలా ఉండాలనుకుంటున్నారని చెప్పండి, ఆయన చిత్తం చేయడానికి బలము, మార్గదర్శకత్వం కోసం అడగండి. ఆ ప్రార్థనకు దేవుడు ఎప్పుడూ జవాబిస్తాడు.

## స్వీయ పరీక్ష

మీ రోజువారీ మౌన ధ్యాన సమయం ఎప్పుడూ క్రమంగా జరుగుతున్నదా? మీరు ఒంటరి ప్రార్థనలోను, కుటుంబ ప్రార్థనలో సమయాన్ని వెచ్చిస్తున్నారా? మీరు ఈ విషయంలో విఫలమైతే, దేవుని క్షమాపణను కోరుతూ దిగువ ఒక ప్రార్థనను వ్రాయండి, మరలా ప్రారంభించి దానిలో కొనసాగటానికి కృప ఇవ్వమనండి.

## దేవుడు అందజేస్తాడు

జ్ఞాపకం ఉంచుకోండి, మీరు విఫలమైనప్పుడు క్షమించు అని దేవునిని అడగడానికి ఆయన మీకు కావలసిన శక్తిని దీనత్వమును అనుగ్రహిస్తాడు. మీ వైఫల్యాలకు సాకులు చెప్పద్దు, కప్పిపుచ్చవద్దు లేదా వాటికి భయపడవద్దు. యేసు దానిని సిలువపై ప్రాయశ్చిత్తము చేశాడు. క్షమించమని అడగడానికి మనం ఇష్టపడాలి.

**మన పరివర్తనకు ఇదే కీలకం.**

మనము పాపము చేసినప్పుడు దేవుని పరిశుద్ధాత్మ మనలను ఒప్పిస్తాడు (యోహాను 16:8-9).

పాపాన్ని ఒప్పుకోవడం (1 యోహాను 1:9),

పశ్చాత్తాపపడడం లేదా పరిశుద్ధత వైపు మరొక దిశను మార్చడం (అపొస్తలుల కార్యములు 17:30),

మరియు పూర్తి సహవాసానికి పునరుద్ధరించబడటానికి రూపాంతరం చెందడానికి ఆయన యొద్ద క్షమాపణను అడగడం (ఎఫెసీ.1:7) అనేదిమన బాధ్యత. మీ ప్రవర్తన వల్ల బాధపడ్డ వ్యక్తిని క్షమించమని అడగండి.

కావున నీవు బలిపీఠమునొద్ద అర్పణము నర్పించుచుండగా నీమీద నీ సహోదరునికి విరోధమేమైననుకలదని అక్కడ నీకు జ్ఞాపకము వచ్చినయెడల అక్కడ బలిపీఠము నెదుటనే నీ యర్పణము విడిచిపెట్టి, మొదట వెళ్లి నీ సహోదరునితో సమాధానపడుము; అటు తరువాత వచ్చి నీ యర్పణము నర్పింపుము. (మత్తయి 5:23-24)

మీరు క్షమాపణ అడగవలసిన అవసరం వస్తే లేదా ఎవరినైనా క్షమించుటకు మీకు సహాయం కావాలంటే, అనుబంధం పి : నమ్మకం మరియు క్షమాపణ చూడండి, మీ వైవాహిక జీవితంలో క్షమించుటకు అర్థం చేసుకోవడంలో, దానిని ఆచరించడంలో మీకు సహాయం చేస్తుంది.

**భార్య యొక్క భాగం**

భార్యలారా, మీ భర్త వైఫల్యాలు మీకు బాగా తెలుసునని నాకు తెలుసు, అందుకనే మీ ఇద్దరిలో దేవుడు ఏమి చేయగలడో దానిని విశ్వసించ వలసి అవసరత నీకు ఉన్నది. మీ భర్తను ధృవీకరించుటలోను మీ ఇంటికి దైవిక నాయకత్వంలో విజయం సాధించడంలో అతనికి సహాయం చేయడం కోసం మీరు అతనిని దేవుని శాశ్వతమైన దృక్పథంతో చూడటం అవసరం.

నా భార్య నన్ను తెలుసుకున్న తరువాత అనేక సంవత్సరాలుగా నేను మారతానని నమ్మడం ఎంతకష్టమో నేను ఊహించుటకు ప్రయత్నించాను. దేవుడు నా ఇంటిపై నన్ను నాయకుడిగా, కాపరిగా, యాజకునిగా చేసినది, మార్గం వెంట వైఫల్యాలు ఉన్నప్పటికీ ఇది నిరంతరం విశ్వాస ప్రక్రియ. అయితే ఆమె నమ్ముటకు, దేవుణ్ణి స్తుతించుటకు ఎంచుకుంది, నేను ఎవరనే దాని మీద ఆమె నన్ను చూడటం మానేసి, ''సరే, దేవా, అతను ఇలా ఉండగలడని మీరు అంటున్నారు.

నేను అతనిని నమ్మలేనని భావించినప్పుడు నేను నిన్ను విశ్వసిస్తున్నాను/నమ్ముతున్నాను." అనుభూతి/భావన అనే పదాన్ని గమనించండి, భావాలు మారవచ్చు, మారతాయి అని గుర్తించండి. అయితే దేవుని సత్యం మారదు.

భార్యలారా, మీరు దేవుణ్ణి నమ్ముతున్నారా? ఆయన మీరిద్దరూ క్రీస్తు స్వరూపంలోనికి మార్చబడుచుండగా మీ భర్తకు ప్రేమతో, వినయపూర్వకంగా, దృఢపరచు రీతిగ సహాయం చేయడానికి ఆయన నీవు నమ్ముటకు విశ్వాసం, కృపను(శక్తిని) ఇస్తాడు.
దేవుని సహాయాన్ని కోరుతూ మీ ప్రార్థనను క్రింద వ్రాయండి.

### దేవుడు ఇప్పటికే అక్కడ ఉన్నాడు

దేవుడు మన విషయమై ఎప్పుడూ ఆశ్చర్యపడడు ఎందుకంటే ఆయన నిత్యత్వంలో- అనగా కాలం వెలుపల జీవిస్తున్నాడు. ఆయన మన జీవితాలను మొత్తంగా చూస్తాడు, కాబట్టి ఏమి జరగబోతుందో ఆయనకి ముందే తెలుసు.

మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము. (ఎఫెసీయులకు **2:10**)

________________________________________

________________________________________

________________________________________

ఈ వచనంలోని రెండు సత్యాలు మనకు ఓదార్పునిస్తాయి. మొదటిది, మనం ఆయన పనియైయున్నాము. మీరు దేవుని కవిత, మీ వైవాహిక జీవితం, కుటుంబ సహా ఆయన కళాఖండంగా అవుతున్నాము. రెండవది, ఆయన కృప ఆయన చిత్తాన్ని చేయగలిగేలా చేస్తుంది. మనము క్రీస్తు యేసులో సత్క్రియల కొరకు సృష్టించబడ్డాము.
మీరు ఈరోజు లేదా రేపు మీ జీవిత భాగస్వామి, పిల్లల విషయంలో ఎలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నప్పటికీ, దేవుడు ఇప్పటికే అక్కడ ఉన్నాడు గనుక, మంచి పనులు చేయడానికి మిమ్మల్ని సిద్ధం చేసాడు అని మీరు దేవుణ్ణి స్తుతించవచ్చు. అయితే, మీరు ఆయన వైపు చూస్తు, ఆయన మీ కోసం ఏర్పాటు చేసిన మార్గంలో నడవాలని ఎంచుకోవాలి.

**వాస్తవ అంశం**

పనితనం-మన ఆంగ్ల పద పద్యం పోలేమా (గ్రీకు) నుండి వచ్చింది, దీని అర్థం ఏదైనా, పని, పని, పనితనం, 2 కళాఖండాన్ని తయారు చేయడం.

పురుషులారా, భర్తలారా, తండ్రులారా, దేవుడు మిమ్మల్ని పిలిచాడని, మీ సొంత శక్తితో కాక తన శక్తి, బలముతో నాయకులుగా నడిపించేలా మిమ్మల్ని రూపొందించాడని మీరు తెలుసుకోవాలని దేవుడు కోరుకుంటున్నాడు. దేవుడు కుటుంబాన్ని సృష్టించి, దానిని ఎలా నిర్వహించాలో తన ప్రణాళికను స్పష్టంగా చెప్పాడు, మన భార్యలను, పిల్లలను మన అధికారను సంరక్షణలోను ఉంచాడు.

నేటి సమాజంలో ఆలోచన ఖచ్చితంగా బోధించబడలేదు లేదా జనాదరణ పొందలేదు కాబట్టి ఇది ఒక కొత్త భావన అయుండవచ్చు. మీ భార్యకు ఇది కష్టమైన సర్దుబాటు కావచ్చు, అయితే నిరుత్సాహపడకండి. దేవుని మార్గదర్శకత్వం కోసం వెతుకుతూ ఉండండి. వినయంగా విధేయతతో ఉండండి, మీరందరూ ఆశీర్వదించబడతారు.

### కుటుంబంలో అధికారం అనేది దేవుని రూపకల్పన

ఆచారాలు, సంస్థాగత నిర్వహణ శైలిని అనుసరించే నాయకుడిచే పురపాలక పాలన పాలించబడినట్లే, కుటుంబం కూడా. అయితే ఒక ముఖ్యమైన వ్యత్యాసం ఉంది: మన కుటుంబ నమూనా దేవుని నుండి వచ్చింది, విజయం కోసమైన లౌకిక నమూనా కాదు. మనము సంప్రదాయాలు, సాంస్కృతిక ప్రమాణాలు, జాతి విశ్వాసాలు, లౌకిక సలహాలు లేదా దేవుని వాక్యముకు, ఆయన చిత్తానికి వెలుపల ఉన్న ఏది ఉపయోగించినా మనం అభివృద్ధి చెందలేము. మరియు దేవుడైన యెహోవా—నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను (ఆదికాండము 2:18)

> **వాస్తవ అంశం**
>
> సహాయకుడు-వెంట వచ్చి సహాయం చేసేవాడు, నడిపించేవాడు కాదు, సహాయం చేసేవాడు.

అనేక కుటుంభాలు సతమమౌతున్నాయి ఎందుకంటే భార్య ఒక రీతిగా పెంచిబడినది, భర్త మరో రీతిగా పెంచబడినాడు, మరియు గృహ జీవితంలోని అనేక రంగాలలో భార్యకు నాయకత్వం ఇవ్వబడింది.
ఆమె పిల్లలకు ప్రాథమిక పోషణఇచ్చు వ్యక్తిగా, ఇంటి పనులను నిర్వహించు వ్యక్తిగా ఉంటున్నందున ఇది సహజంగా కనిపిస్తుంది. భర్త ఇంటికి వచ్చి తన భార్యకు సహాయకుడిగా పనిచేయడం సర్వసాధారణం. ఈ పద్ధతి మన సమాజంలో అభివృద్ధి చెందినప్పటికీ, ఇది దేవుని విధానం కాదు.

### లోతుగా తవ్వు

దేవుడు కుటుంబం కొరకు ఏర్పరచిన క్రమాన్ని వివరించండి.

ప్రతి పురుషునికి శిరస్సు క్రీస్తనియు, స్త్రీకి శిరస్సు పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు మీరు తెలిసి కొనవలెనని కోరుచున్నాను. (1 కొరింథీయులకు 11:3)

____________________________________________

____________________________________________

____________________________________________

భార్యలారా, మీ భర్తలకు విధేయులై యుండుడి; ఇది ప్రభువునుబట్టి యుక్తమైయున్నది.భర్తలారా, మీ భార్యలను ప్రేమించుడి, వారిని నిష్ఠురపెట్టకుడి.పిల్లలారా, అన్ని విషయములలో మీ తలిదండ్రుల మాట వినుడి; ఇది ప్రభువునుబట్టి మెచ్చుకొనతగినది. తండ్రులారా, మీ పిల్లల మనస్సు క్రుంగకుండునట్లు వారికి కోపము పుట్టింపకుడి. (కొలొస్సయులకు 3:18-21)

______________________________________________________________________________

______________________________________________________________________________

______________________________________________________________________________

దేవుడు ఒక అధికారక నిర్మాణాన్ని, నిర్వహణ శైలిని స్థాపించాడు. ఈ క్రమం దేవుని వాక్యమంతటా స్పష్టంగా చూడగలము: దేవుడు, పురుషుడు, స్త్రీ మరియు పిల్లలు. పురుషులారా, మీరు ఏవిషయంలోనైనా మీ భార్యకు మీ బాధ్యతను ఇచ్చినట్లయితే లేదా అప్పగించినట్లయితే, ఇది దేవుని చిత్తం కాదు. కొంతమంది భార్యలు దాని కోసం పోరాడి గెలిచారు, అయితే దేవుడు మీకు అప్పగించిన దానిని మీరు పోగొట్టుకున్నారు.

అంటే ఆపనిని నిర్వహించడానికి దేవుడు సన్నద్ధం చేయని వ్యక్తికి బాధ్యతను వదులుకోవడం, అందుకే చాలా వివాహాలు బాధపడుతున్నాయి, అందుకే భార్య భర్తలు తమ వివాహాలలో దేవుని కోసం ఫలించలేకపోతున్నారు. దీనిని మరింత దిగ్భ్రాంతికరమైన స్థాయికి తీసుకువెళ్లి చెప్పాలంటే, పురుషుడు ఇంటిలోని అన్ని రంగాలలో నాయకత్వం వహించాలని దేవుడు చెప్పాడు, కొన్నింటిలో మాత్రమే కాదు (1 తిమోతి 3:4-5). ఇది కుటుంబం పట్ల దేవుని స్పష్టమైన సంకల్పం.

**వ్యక్తిగత బలాలు**

వివాహానికి ముందు ఒక జంట "అతని బలాలు, ఆమె బలాలు" వివాహంలో జీవనశైలిని ఉపయోగించాలని యోచిస్తున్నారు. వారు కొన్ని పరీక్షలు పెట్టుకున్నారు, భాగస్వామ్య విషయంలో సమానంగా ఫలితాలు వచ్చాయి.

అప్పుడు నాయకురాలిగా ఆమెకు అనుకూలంగా ఆర్థిక పరిస్థితి 80 శాతానికి పెరిగింది. నేను అడిగాను, "ఇది ఎక్కడ నుండి మీరు తీసుకు వచ్చారు? సరే, కాబట్టి మీరు బడ్జెట్, అకౌంటింగ్‌లో మెరుగ్గా ఉన్నారు, మరింత పొదుపుగా ఉన్నారు, మీ చెక్‌బుక్‌ను సరిదిద్దడంలో మెరుగ్గా ఉన్నారు, అయితే మీరు ఆర్థిక విషయాలలో 80 శాతం నిర్ణయం తీసుకోవాలనుకుంటున్నారా? బైబిలు ఏమి చెపుతుంది? పురుషుడు ప్రతి విషయంలోనూ నాయకత్వం వహించాలని బైబిలు చెపుతుంది.." నేను మహిళలను లక్ష్యంగా చేసుకోవడం లేదు, ఎందుకంటే చాలా మంది పురుషులు తమ భార్యలు తమ బాధ్యతలను చూసుకోవాలని ఇష్టపడతారు.

ఒక భార్యకు చెక్‌బుక్‌ను సరిదిద్దడం విషయంలోను, బిల్లులు చెల్లించడంలోను, ఇంకా అలాంటి విషయాలలో మరింత క్రమబద్ధంగా ఉండటం వంటి నైపుణ్యతలు, ప్రతిభ ఉంటే, ఆమె అలా చేయాలా? దేవుణ్ణి స్తుతించండి, అవును చేయాలి. ముఖ్యంగా భర్త దాని విషయంలో

బాగా లేకుంటే చేయవచ్చు. ఆమె మీ సహాయకురాలు. మీ ఆమోదంతో అన్ని నిర్ణయాలు సంయుక్తంగా తీసుకోవడం అది ఆమెకు విడిచిపెట్టడం కాదు.

మన లక్ష్యం దేవుని చిత్తమును ఆయన ఉద్దేశ్యాన్ని నెరవేర్చడము ఆయనను మహిమపరచడం, మీరు ఆమెకు ఎక్కువ నైపుణ్యం ఉన్న విషయాలు నిర్వహిస్తుంటే ఆమెకు అప్పగించండి, పర్యవేక్షించండి. అయితే ఆమెపై బడ్జెట్‌కు సంబంధించిన అన్ని బాధ్యతలను, ఒత్తిడిని వదిలివేసి, తరవాత మొత్తం డబ్బు ఎక్కడికి వెళుతుందో తెలయట్లేదు అని లేదా దశమ భాగపు చెక్కులు ఎందుకు పంపలేదు అని ఫిర్యాదు చేయవద్దు.

భార్యాభర్తలు స్పష్టమైన, ఉమ్మడిగా అంగీకరించిన ఖర్చు బడ్జెట్‌ను కలిగి ఉండాలి. నెలవారీ బిల్లులు ఎలా చెల్లిస్తారు, అసలు ఎవరు చెల్లిస్తారు అనే పద్ధతిని ఏర్పాటు చేయాలి. ఒక భార్య మెరుగ్గా సన్నధతో ఉంటే, క్రమబద్ధంగా ఉంటే, ఆమె దానిని చేయవచ్చు.
అయితే కుటుంబానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళికలో ఏవైనా మార్పులు చేయడానికి ముందు పురుషుడు అన్ని ఆదాయాలు, ఖర్చులు, ఏవైనా మార్పులను పరిగణనలోకి తీసుకుంటే వాటి గురించి తెలుసుకొని ఉండాలి.

**కార్యాచరణ ప్రణాళిక 1**

మీరు క్రైస్తవ దృక్కోణం నుండి ఆర్థిక విషయాలపై ఎన్నడూ శిష్యులుగా ఉండకపోతే, వారు క్రౌన్ ఫైనాన్షియల్ మినిస్ట్రీస్ లేదా దేవ్ రామ్‌సే పుస్తకాలను ఉపయోగిస్తున్నారో లేదో తెలుసుకోవడం కోసం వెబ్ సైట్ లోనికి వెళ్లడానికి మీ సంఘాన్ని సంప్రదించండి. ఈ రెండింటినీ చిన్న సమూహంగా బోధించవచ్చు లేదా సమాచారం కోసం మీరు వాటిని ఆన్‌లైన్‌లో సందర్శించవచ్చు.

## నడిపించడానికి సరైన మార్గం

భర్త లేదా తండ్రి దేవుడు హెచ్చరించినట్లుగా నడిపించాలి, భారం మోపే చేతితో ఒక నియంతగా కాదు, కాని ప్రభువు యొక్క ప్రేమగల సేవకునిగా నడిపించాలి.

సత్య విషయమైన అనుభవజ్ఞానము వారికి కలుగుటకై, దేవుడొకవేళ ఎదురాడు వారికి మారుమనస్సు దయచేయును; అందువలన సాతాను తన యిష్టము చొప్పున చెరపట్టిన వీరు వాని యురిలోనుండి తప్పించుకొని మేలుకొనెదరేమో అని, (**2 తిమోతి 2:24–25**)

నాయకత్వానికి సంబంధించిన ఈ నాలుగు సూత్రాలు నేరుగా దేవుని వాక్యం నుండి వచ్చాయి మరియు అవి ఆయన చిత్తంలో నడిపించే మార్గదర్శకాలు. ఒక భర్త ఈ విధంగా నడిపించినప్పుడు, సరిదిద్దినప్పుడు తన పని బాగా చేయగలడు.

**1.సేవకుడిగా ఉండండి**

దైవజనుడిగా, ప్రభువు సేవకుడు ఆయన చిత్తం చేయడానికి సమర్పించు కొన్నాడు. నాయకుడిగా ఉండాలంటే మొదట సేవకునిగా ఉండాలి అని బైబిలు చెపుతుంది.. దీని అర్థం మీ భార్యబిడ్డలకు సేవ చేయడానికి మీరు ఏమి చేయాలనుకుంటున్నారో వారిని అడగండి. కొంతమంది తండ్రులు తమ భార్య లేదా వారి పిల్లల ఇష్టాన్ని చేయడం కోసం వెళ్ళేవారిగా మారారు, ఇది గందరగోళాన్ని కలుగ చేస్తుంది.

బాధ్యతను పంచుకొంటాము, అయితే అధికారమును కాదు. పురుషులారా, అన్ని విషయాలలో పర్యవేక్షించుటకు, అవగాహన కలిగి యుండుటకు మనం దేవుని చేసిన రూపకల్పనకు సమర్పించు కొంటాము. అయితే ప్రాతినిధ్యం అప్పగించడం కూడా దేవుని రూపకల్పనయే. యేసు తన తండ్రి చిత్తం నెరవర్చడానికి వచ్చాడు. తండ్రి తన కుమారునికి పనిని అప్పగించాడు, యేసు ప్రభువు ఇప్పుడు మనకు అప్పగించాడు. మన కుటుంబంలోని వారికి అప్పగించవచ్చు.

## 2.మృదువుగా ఉండండి

సేవకుడు అందరితో మృదువుగా ఉండాలి. ఆధిపత్య స్ఫూర్తి కలిగి మన నాయకత్వ శైలిగా ఉండాలని దేవుడు కోరుకొనడు.

మీరు దేవుణ్ణి సేవిస్తున్నప్పుడు మీరు కొన్నిసార్లు ఉద్దేశపూర్వకంగాను మరికొన్నిసార్లు అజ్ఞానంతోను తప్పులు చేస్తారు. మీరు మీ కుటుంబాన్ని పర్యవేక్షిస్తున్నప్పుడు, వారు మీ సున్నితమైన, సహేతుకమైన నాయకత్వానికి లొంగిపోవడం నేర్చుకొంటూ ఉన్నప్పుడు, అవిధేయత, తప్పులు ఉంటాయి. జ్ఞాపకం ఉంచుకోండి, మీరు వారికి దేవుని ప్రతినిధి, ఆయన ప్రతిబింబం. మనము ఆయన యెదుట మనలను మనము తగ్గించుకొని ఉన్నప్పుడు దేవుడు సహనం కలిగి క్షమించేవాడుగా ఉన్నాడు. ఆ ప్రేమనే ఆయన మీ సంరక్షణలో ఉంచిన వారికి అనగా మీ భార్య, పిల్లలకు అందించండి. దేవుని జ్ఞానాన్ని అన్వయిస్తూ, పర్యవేక్షిస్తూ, దిశానిర్దేశం చేయడం మీ బాధ్యత, అయితే మీ కుటుంబంలోని వారు మీ మార్గాన్ని అనుసరించడంలో విఫలమైనప్పుడు వారిని క్షమించుట, కనికరించుట కూడ మీ బాధ్యత.

> **వాస్తవ అంశం**
>
> మృదుత్వం——కనిపించే, యుక్తమైనది; న్యాయమైన, తగినంత, మితమైన, సహనం, చట్టం యొక్క లేఖపై పట్టుబట్టడం లేదు; ఇది కేసు యొక్క వాస్తవాలను మానవీయంగా మరియు సహేతుకంగా చూసే శ్రద్ధను వ్యక్తపరుస్తుంది."

మీకు కష్టపడుతున్న దృఢ సంకల్పం ఉన్న భార్య ఉండవచ్చు, ఈ సమాచారం ఆమెకు నచ్చనట్లు మీరు గ్రహించి ఉండవచ్చు. మీరు చర్చించుటకు భయపడవచ్చు, వాస్తవానికి కొన్ని విషయాలలో మీరు నాయకత్వం వహించడం చాలా తక్కువ. ఇది సర్వసాధారణం. కొంతమంది స్త్రీలు తమ సొంత హద్దులు కలిగి ఉంటారు, వారు అక్కడ నుండి కదలరు.

వారు వారి భర్తతో అంటున్నారు, “ నడిపించడం అంటే ఏంటి? నీవు ఎక్కడికి వెళ్తున్నావో కూడా మీకు తెలియదు. నీవు చేసిన చెడుపనులనంతటిని చూడు. . . నీవు నడిపించడానికి నేను అనుమతిస్తానా? అది మరచిపో!"

కొంతమంది పురుషులు దానిని విని, అంతే గదా అని నమ్మి ధైర్యంగా ముందుకు వెళ్ళరు, మరియు ఇలా అన్నారు, ‘‘అలాకాదు, ఏది ఏమైనా, మనము దీనిని తిప్పికొట్టబోతున్నాము. మనము ముందుకు వెళ్తున్నాము, దీనిని మార్చబోతున్నాము. దేవుడు నన్ను పిలిచాడని, నన్ను అభిషేకించాడని నేను నమ్ముతున్నాను, నా గత వైఫల్యాలను చూడటం మానేసి, ఆయనను చూడటం ప్రారంభించి వాగ్దానాలను నమ్మాలని ఆయన కోరుకుంటున్నారు.’’ కష్టాలు ఎదురైనప్పుడు దేవుణ్ణి విశ్వసించి, ఆయనను అనుసరించడాన్ని ఎంచుకోండి.

**మృదుత్వం అనేది ఆత్మఫలం, ఇది దేవునితో మీ సంబంధం నుండి వస్తుంది.**

అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయా ళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము.ఇట్టివాటికి విరోధమైన నియమమేదియు లేదు. (గలతీయులకు 5:22-23)

**కార్యాచరణ ప్రణాళిక 2**

భర్తగా మీరు, మీ కుటుంబంలో నాయకత్వ పాత్రలో ముందుకు సాగడం కష్టమైతే, బలం కొరకు, మీ భార్య హృదయాన్ని తెరవడానికి దేవునికి ఒక ప్రార్థన రాయండి.

________________________________________________________________________

________________________________________________________________________

________________________________________________________________________

భార్యగా, దేవుని వాక్యం నుండి ఈ సత్యాలను పొందుకోవడంలో నీకు ఇబ్బందిగా ఉంటే, నీ అవిశ్వాసం తొలగించమని, నీ భర్త దైవభక్తి గల నాయకుడిగా మారడానికి అతని కృప చూపమని దేవుని సహాయం కోరుతూ ఒక ప్రార్థన రాయండి.

________________________________________________________________________

________________________________________________________________________

________________________________________________________________________

**3.వినయంగా ఉండండి**

దైవభక్తిగల సేవకుడు ఇతరులతో వినయంగా వ్యవహరిస్తాడు. దీనర్థం ఇతరులను మనకంటే గొప్పవారిగా భావించడం, మనల్ని మనం మంచివారిగా లేదా ముఖ్యమైనవారిగా చూడకుండా దేవుని దృష్టిలో సమానంగా చూడడం. మనల్ని పిలిచి అభిషేకం చేసేది దేవుడే. ఆయన విజయం సాధించడానికి అన్ని సూచనలను, శక్తిని అనుగ్రహిస్తాడు.

కక్షచేతనైనను వృథాతిశయముచేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తన కంటె యోగ్యుడని యెంచుచు (ఫిలిప్పీయులకు 2:3)

నేను నా భార్య వద్దకు వెళ్లి, ''సరే, దేవుని చిత్త ప్రకారం నేనే యజమానిని, నేను ఇక్కడ అందరికంటే తెలివైనవాడిని, ఏవిధముగానైన అన్నీ తెలిసినవాడిని'' అని ప్రకటించి ఉంటే, ఆమె నాకు లోబడి ఉండుటకు ఇష్టపడుతుందా? మన వైఖరితో మనము తెలియజేసే దృక్పదం మనం గ్రహించిన దానికంటే దగ్గరగా ఉండవచ్చు.

దేవుడు నన్ను పిలిచి, క్షమించినప్పుడు నేను స్వార్థపరుడిని, అర్హత లేనివాడిని. తరవాత నేను నాయకత్వం వహించాలని, నా భార్య నాకు లొంగిపోవాలని ఆయన కోరుకుంటున్నారని నేను తెలుసుకున్నాను, అయితే నా నాయకత్వం మృదుత్వం, వినయంతో కూడిన హృదయం నుండి రావాలని. అది ఆయన విధములో చేయుట అంటే, మన భార్యలు వ్యవస్థను కాళ్ళతో కొడుతున్నప్పటికి, లేదా మన పిల్లలు మనల్ని సవాలు చేస్తున్నప్పుడు కూడా వారి పట్ల చాలా దయ, సహనం చూపుతూ ఉండాలి.

### 4. దిద్దుబాటు తీసుకురండి

ఒక నాయకుడు తన అధికారం క్రింద ఉన్నవారిని సరిదిద్దాలి. అయితే ఈ వాక్యముతో సరిదిద్దడం అంటే ఏమిటో మనం అర్థం చేసుకోవాలి. మొదటిగా, ఏ పరిస్థితిలోనైనా వాక్యానికి, దేవుని చిత్తానికి స్పష్టత తీసుకురావాలి మరియు అనుసరించడానికి దైవిక ప్రణాళికను కలిగి ఉండాలి. రెండవదిగా, దానికోసం నిలబడి, ముందుకు వెళ్ళుతూ, వదలకుండా, వెనక్కి తగ్గకుండా మీ బాధ్యతను వదులుకోకుండా ఆ ప్రణాళికను అమలు చేయడం.

దేవుడు తన వాక్యం ద్వారా మీతో మాట్లాడినప్పుడు, "అది చాలా శక్తివంతమైనది, బహుశా మనం వాటిలో ఒకటి లేదా రెండు సూత్రాలను మాత్రమే ఉపయోగించాలి" అని చెప్పకండి. దయచేసి అంతటిని కోరుకొండి, విశ్వసించండి, ప్రార్థించండి, దేవుడు ఆజ్ఞాపించినట్లు పని చేయడానికి సమర్పించుకొని ఉండండి.

దేవునికి అన్నీ సాధ్యమేనని బైబిలు చెపుతుంది. (మార్కు 9:23; 10:27). మన గృహాలలో ఎలా నడిపించాలన్నదానికి యేసు ప్రభువు గొప్ప ఉదాహరణ, మరియు పరీక్షలు, వ్యతిరేకత ఉన్నప్పుడు ఎలా చేయాలో ఆయన వాక్యం మనకు బోధిస్తున్నది. నాయకుడు నిష్క్రియంగా లేదా ప్రమేయం లేకుండా ఉండకూడదు. మనము మన బాధ్యత లేదా అధికారాన్ని వదులుకోకూడదు.

జ్ఞాపకం ఉంచుకోండి, భార్యలు మనకు సహాయకులు, అయితే వారి ప్రతిభను సామర్థ్యాలను వాడకుండా లేదా ప్రతినిధులుగా చేయకుండా ఉండే మూర్ఖులము కాదు. భార్య ఎక్కువగా గృహాన్ని నిర్వహిస్తుంది, ముఖ్యముగా ఒక తల్లిగా, పిల్లలను చూసుకొనుటలో ఎక్కువ సమయం గడుపుతుంది, అయితే ఇది ఏదైనా తుది నిర్ణయంలో భర్త పర్యవేక్షించడం, అధికారిక మాటను కలిగి ఉండటంతో బృందంగా కృషి చేయవచ్చు. ఇది కుటుంబం విషయంలో దేవుని నిర్వాహణ శైలి.

**కార్యాచరణ ప్రణాళిక 3**

భర్తగా మీరు దేవుడు ఇచ్చిన ఈ బాధ్యత గురించి మీకు ఏవైనా భయాలు లేదా అభ్యంతరాలు ఉంటే, మీ ప్రార్థనను క్రింద వ్రాయండి. మీ ఇంటిలో ఈ సూత్రాలను సాధకము చేయునట్లు ఆయనను విశ్వసిస్తూ ముందుకు సాగడానికి జ్ఞానమును కృపను, అనుగ్రహించమని దేవుడిని అడగండి. మీ భార్య లేదా పిల్లల నుండి ఎటువంటి వ్యతిరేకత వచ్చినా ప్రేమగా వ్యవహరించుటకు సహనమును పట్టుదల ఇవ్వమని దేవుని అడగండి.

భార్యగా, మీరు ఇప్పటికే దీని కోసం ప్రార్థిస్తూ ఉంటే, ప్రభువును స్తుతించండి, మీ భర్తను ప్రోత్సహించడానికి, ధృవీకరించడానికి శక్తిని అడగండి. మీ ప్రార్థనను క్రింద వ్రాయండి. మీకు భయాలు, అరమరికలు ఉంటే, వాటిని ఒప్పుకొని, ఇది సరైనది కానప్పటికీ, ఇది మీ కుటుంబం కోసం ఆయన ప్రణాళిక అని విశ్వసించే కృపను ఇవ్వమని దేవుడిని అడగండి.

____________________________________________

____________________________________________

____________________________________________

____________________________________________

____________________________________________

____________________________________________

# పాఠం 4

# తండ్రి ప్రభావం

తల్లి ప్రభావాన్ని అధిగమించే అతీంద్రియ శక్తిని తండ్రులు కలిగి ఉంటారని పరిశోధనలు పదే పదే చూపిస్తున్నాయి. లౌకిక తత్వవేత్త అయిన సిగ్మండ్ ఫ్రాయిడ్ సహితం, కుటుంబ గతిశాస్త్రంపై ప్రముఖ రచయిత అయిన ఆయన, పిల్లల జీవిత గమనాన్ని ప్రభావితం చేసే అసాధారణ శక్తి తండ్రులకు ఉందని అంగీకరించాడు.

క్రైస్తవులుగా ఇది దేవుని రూపకల్పనకు రుజువు అని మనకు తెలుసు, కుటుంబం మీద నాయకత్వ పాత్రలో పురుషులను ఉంచే ప్రణాళిక ఇది. ఈ ప్రణాళికను అనుసరించేవారు, దేవుని చిత్తాన్ని స్వీకరించడానికి అమలు చేయడానికి సిద్ధంగా ఉన్న భార్యాభర్తలు దేవునికి మహిమను తెస్తారు, వారి జీవితాలలో ఆయన ఆశీర్వాదము యొక్క హామీ ఇచ్చాడు.

2000 నాటి గణాంకాల ప్రకారం, గృహంలో క్రీస్తును అంగీకరించే మొదటి వ్యక్తి తల్లి అయినప్పుడు, మిగిలిన కుటుంబం క్రీస్తును తెలుసుకునే అవకాశం 17 శాతం ఉంటుంది. అయితే యేసుక్రీస్తును అంగీకరించే మొదటి వ్యక్తి తండ్రి అయితే, మొత్తం కుటుంబం ప్రభువును తెలుసుకునే అవకాశం 93 శాతం ఉంటుంది.4 తండ్రులు తమ పిల్లలపై చూపే ప్రభావాన్ని ప్రదర్శించే అనేక గణాంకాలలో ఇది ఒకటి.

అవును, ఒక పురుషుడు నాయకునిగా నడిపించడానికి దేవుడు సృష్టించాడు, అయితే ఒక స్త్రీని అతనికి సహాయకురాలిగా సృష్టించాడు, అతనికి కావలసిన విధముగా ఆ పాత్రను నెరవేర్చడానికి, సన్నద్ధం కావడానికి సృష్టించబడినది. అలాగని భార్య ప్రాముఖ్యత తక్కువా? ఖచ్చితంగా కాదు. పురుషులరా, మనకు మన భార్యల చొరవ, సహాయం కావాలి. స్త్రీలుగా వారు మనకు లేని జ్ఞానము, వివేకము, వివేచన, ఆలోచన దృక్పథం, దేవుని నుండి వచ్చిన బహుమతులతో మనలను సంపూర్ణం చేస్తారు.

పిల్లలను పోషించే, పెంచే ఒక మహిళ తల్లిదండ్రులు ఇద్దరూ ఏర్పాటు చేసిన ప్రణాళికను అనుసరిస్తోంది. ఆమె తండ్రి సంరక్షణలో ఉందని, ఆమె నియమ నిబంధనలు, క్రమశిక్షణను అమలు చేస్తూ అతనికి ప్రాతినిధ్యం వహిస్తుందని వారు స్పష్టంగా తెలుసుకొని ఉండాలి.
ఈ విధంగా, భార్య దేవుడు ఇచ్చిన నాయకత్వపు సంరక్షణలో ఉంది. పిల్లల పెంపకంలో తల్లి నాయకత్వం వహిస్తున్న ఇంట్లో, అది ఏ కారణం చేతనైనా, ఆమె చివరికి ఒత్తిడికి, నిరాశకు, అసంపూర్ణతను గురవుతుంది. నాన్న నడిపించక పోతే, దానిని మార్చడం అనేది ఇక్కడ సవాలు(గా తీసుకోవాలి). పురుషులారా, మీరు మాత్రమే నాయకత్వం వహించగలరు. మీరు దీనిని నమ్ముతున్నారా?

______________________________________________________________________

______________________________________________________________________

______________________________________________________________________

భార్యాభర్తలారా, మీరు ఈ రకమైన గృహ నిర్వహణను అమలు చేయడానికి ముందుకు సాగినప్పుడు, ఎల్లప్పుడూ ప్రతిఘటన ఉంటుంది. ఉదాహరణకు, నా ఇంట్లో పిల్లలు నా భార్యతో గొడవపడుతున్నప్పుడు, వారు నాతో గొడవ పడుతున్నారని మేము స్పష్టంగా చెప్పాము. నా భార్యను సంరక్షించడానికి, మద్దతుగా ఉంటానికి ఒక విధానం, పిల్లలతో ఇలా అంటాను "తెలివిగా ఎన్నుకోండి. మీకు రెట్టింపు క్రమశిక్షణ కావాలంటే, మీ అమ్మను నిర్లక్షం చేసి నేను ఇంటికి వచ్చే వరకు వేచి ఉండండి. జ్ఞాపకం ఉంచుకోండి. నేను ఇక్కడ లేనప్పుడు, అమ్మ బాధ్యత వహిస్తుంది. నేను అధ్యక్షుడిని; మీ అమ్మ ఉప అధ్యక్షురాలు."

మీకు పిల్లలు ఉన్నట్లయితే, మా వెబ్‌సైట్ FDM. worldలో అందుబాటులో ఉన్న మా పేరెంటింగ్ సిరీస్ (పిల్లల పెంపకం సిరీస్), పేరెంటింగ్ ఈజ్ ఎ మినిస్ట్రీని/ "పిల్లల పెంపకం ఒక పరిచర్య" ని పూర్తి చేయమని నేను మిమ్మల్ని గట్టిగా ప్రోత్సహిస్తున్నాను. ఇది ఎలా నడిపించాలో మీకు నేర్పుతుంది. కుటుంబంలో నిర్ణయాలు తీసుకునే ప్రతి విషయంలో అది ఆర్థికమైనవే గాని, పిల్లల క్రమ శిక్షణ విషయంలోనైన నీ భార్యను నిమగ్నం చేయండి. దేవుడు మీరు ఒక్కరే  చెప్పాడు, కాబట్టి మీరు ఆమె సలహాలను, సహాయాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తారు?

**ప్రతిఘటన పరిణామాలను తెస్తుంది**

నా భార్య నేను విభేదించిన సందర్భాలు ఉన్నాయి అయినా క్రెయిగ్ కాస్టర్‌పై కాకుండా దేవునిపై తన నమ్మకాన్ని ఉంచి, నాకు లోబడుటకు ఆమె పిలువబడినది. ఆమె స్వచ్ఛందంగా నా అధికారానికి లోబడినప్పుడు, మానసిక స్థితి, కఠినత్వంతో కాదు, లేదా శారీరకంగా దూరంగా ఉండి కాదు, ఆమె నిజంగా నా నాయకత్వాన్ని ధృవీకరిస్తోంది.

**ఇక్కడ దేవుడు ఏమి చెపుతున్నాడో వివరించండి.**

ప్రతివాడును పై అధికారులకు లోబడియుండ .వలెను; ఏలయనగా దేవునివలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవునివలననే నియమింపబడి యున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు; ఎదిరించువారు తమమీదికి తామే శిక్ష తెచ్చుకొందురు. (రోమా 13:1-2)

అయ్యో! ఇది దేవుడు స్థాపించిన ఆత్మీయ చట్టం, పురుషులు తమకు తాము అధికారం పొందుకోవాలని ప్రచారం చేసుకున్నది కాదు. కొందరి అధికారం అర్థం కానట్టుంది, మరినా భార్య లాగానే మీ మనసులో ప్రశ్నలు ఉన్నాయి.

అయితే "దేవుని నుండి వచ్చు అధికారము తప్ప మరి ఏదీలేదు " (1వ వచనం) అని లేఖనాలు చెపుతున్నాయని గమనించండి.

**దేవుడిచ్చిన అధికారాలను గ్రహించండి.**

ఈ సందర్భంలో మనకు పౌరులందరిపై ప్రభుత్వం ఉంది (తీతు 3:1; 1 పేతురు 2:13—17),
దేవుడు విశ్వాసుల పై సంఘము యొక్క కాపరుల యొక్క అధికారం గురించి కూడా మాట్లాడుతున్నాడు (హెబ్రీ 13:7, 17),
భార్యపై భర్త యొక్క అదికారము గూర్చి (1 కొరింథీయులు 11:3, 8—9; ఎఫెసీయులు 5:22),
పిల్లలపై తల్లిదండ్రులు గూర్చి(నిర్గమకాండము 20:12; సామెతలు 6:20-22; 23:22; లూకా 2:51; ఎఫెసీయులు 6:1),
ఉద్యోగులందరిపై యజమానుల అధికారం గురించి (ఎఫెసీయులు 6:5-8; కొలొస్సీ 3: 22; 1 పేతురు 2:18).

"ఉన్న అధికారులను దేవుడు నియమించాడు" (వచనం 1) అని గమనించండి. "నియమించబడిన" అనే అదే పదము అపొస్తలుల కార్యములు 13:48లో "నిత్యజీవానికి నియమించబడి వారందరు" ఉపయోగించబడింది. అధికారంలో ఉన్నవారిని దేవుడు నియంత్రిస్తున్నాడు. అనగా మంచి ప్రభుత్వ అధికారులను చెడ్డవారిని, మంచి కాపరులను, చెడ్డవారిని, మంచి భర్తలను చెడ్డవారిని, మంచి తల్లిదండ్రులను చెడ్డవారిని, మంచి యజమానులను చెడ్డవారిని, అందరిని. ఇది మనకు అర్థం కాకపోవచ్చు, అయితే దేవుని వాక్యం అదే చెపుతుంది.

____________________________________________________________

____________________________________________________________

____________________________________________________________

చాలా మంది హతసాక్షులు ఎందుకు అయ్యారు అవుతున్నారు అని మీరు అనుకుంటున్నారు? క్రైస్తవులు ప్రభుత్వం (అలాగే అనేక ఇతర అధికారులు) చేతిలో చంపబడ్డారు, ఎందుకంటే చంపేస్తామని బెదిరించినప్పటికీ వారు తమ విశ్వాసాన్ని వారు తిరస్కరించరు. హతసాక్షులు "దేవుడు అన్ని అధికారాలను నియమిస్తాడు" అనే సూత్రంతో జీవించారు, మరణించారు.

అధికారాన్ని ఎదిరించే వారు దేవుని శాసనాన్ని ప్రతిఘటిస్తున్నారు" (వచనం 2), ఇది నేరుగా ప్రభువుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయుటయే అని కూడా లేఖనం పేర్కొంది. ఈ క్రమాన్ని ప్రతిఘటించడం ద్వారా, మీరు మీపై దైవిక తీర్పును తెచ్చుకుంటారు. దేవుడు ఈ ఆత్మీయ నియమాలను ఉనికిలోకి తెచ్చాడు.
అవి గురుత్వాకర్షణ భౌతిక నియమాలు వంటివి మనము ఇంతకు ముందు సమీక్షించాము. గురుత్వాకర్షణ ఒక మంచి విషయమే. అది మన పాదాలను నేలపై దృఢంగా ఉంచి భూమిపై ఇక్కడ ఉంచుతుంది. దేవుని సత్యము అదే చేస్తుంది. అది మనలను దేవుని చిత్తములో దృడముగా నాటుతుంది తద్వారా మనము విధేయత చూపి ఆయన ఆశీర్వాదాలను పొందగలము.

భర్తలారా, దేవుడు మిమ్మల్ని అధికార స్థానం నుండి నడిపించడానికి నియమించాడు. "నేను నాయకత్వం వహించాలని నాకు తెలుసు, అయితే" అని మీరు చెపితే, మీరు దేవుడు మిమ్మల్ని ఏర్పరచిన దానిని మీరు ప్రతిఘటిస్తున్నారు, ఆత్మీయ నియమాన్ని ఉల్లంఘిస్తున్నారు, మీపై తీర్పు తెచ్చుకుంటారు.

ఈ తీర్పు అనేక రూపాలలో రావచ్చు: క్రైస్తవ జీవితాన్ని జీవించడానికి శక్తి లేకపోవడం; మీ అవిధేయతనుబట్టి దేవునిని అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడటం; దేవునితో సాన్నిహిత్యం తగ్గిపోయి శాంతిని, ఆనందాన్ని, ఆత్మవిశ్వాసాన్ని, సంతృప్తిని కోల్పోవుట; ఇంకా అనేకమైన రీతులలో. కుంగిపోవుట, ఆందోళన, సందేహం మరియు భయం వెంటాడతాయి.

.

భర్త నాయకత్వంలో ప్రభువును నమ్మడం అనేది భార్య యొక్క సవాలు. ఒక పురుషుడు అధికారాన్ని తీసుకోవడానికి నిరాకరించినా లేదా భార్య వైవాహిక జీవితం కోసం దేవుని ప్రణాళికకు లోబడడానికి, అంగీకరించడానికి ఇష్టపడకపోయినా, ఇద్దరూ తీవ్ర పర్యవసానాలను చవిచూస్తారు. దేవుడు ఒకరకమైన బాధను తెచ్చి వారిని బెత్తముతో కొట్టబోతున్నాడు.

ఆత్మీయ నియమాలకు అవిధేయత ఎప్పుడూ బాధనే తెస్తుంది. ఇది ఆనందం, శాంతి మరియు సంతృప్తిని కోల్పోయే తీర్పు కావచ్చు, ఫలితంగా గందరగోళం, కష్టాలు, చివరికి నిరాశకు దారి తీస్తుంది. క్రైస్తవమత సామ్రాజ్యంలో దాదాపు 45 శాతం మంది ప్రజలు కుంగుబాటుతో బాధపడుతున్నారని గణాంకాలు చూపిస్తున్నాయి, వారు మానసిక సంబంధమైన ఔషదాలు వేసుకుంటున్నారు. తమను తాము వైద్యపరంగా కుంగిపోయాము అని నిర్వచించుకునే చాలామందికి నేను సలహా ఇచ్చాను.

భార్యాభర్తలుగా ఒకరినొకరు ఎలా మెప్పిస్తున్నారో పరిశీలించిన తరువాత, వారు ఎందుకు కుంగుబాటుకు లోనవుతున్నారో స్పష్టమవుతున్నది. నేను ఇలా అనవచ్చు, ''సరే, మీరు ఎనిమిది ఆత్మీయ నియమాలను ఉల్లంఘిస్తున్నారు. మీరు అలాగే చేస్తున్నందుకు నాకు ఆశ్చర్యంగా ఉంది. మనం ఆత్మీయ నియమాలను ఉల్లంఘించి పర్యవసానాలను పొందకుండా, హృదయంలో, మనస్సులో బాధను పొందకుండా ఉండలేము.'' కుంగుబాటు తరచుగా ఒప్పుకోని పాపమునుబట్టి, పశ్చాత్తాపపడని హృదయం బట్టి దాని ఫలితంగా వస్తుంది. ఇది ఒక పురుషుడు నాయకత్వం వహించనప్పుడు లేదా స్త్రీ లోబడనప్పుడు ఏర్పడుతుంది/చోటుచేసుకుంటుంది.

## స్వీయ పరీక్ష

ఈ సత్యంతో మీరు దేవుణ్ణి నమ్మగలరా? మనం ఆయనకు లొంగిపోకపోతే దేవుడు మనలను బాధతో క్రమశిక్షణలో పెడతాడని, ప్రేరేపిస్తాడు అని మీరు చదివినప్పుడు మీకు ఎలా అనిపిస్తుంది? ఆయన సత్యాన్ని అంగీకరించడానికి విశ్వాసం ఇమ్మని కోరుతూ ప్రార్థన రాయండి. క్రింది వచనాన్ని ధ్యానించండి. మీ జీవితంలో దేవుని పనిని మీరు నమ్మవచ్చు ఎందుకంటే అది ఆయన ప్రియమైన బిడ్డగా ఆయన ప్రేమబట్టి మీకు వస్తుంది.

మరియు కుమారులుగా ఆయన మిమ్మును సంబోధిస్తూ ఇచ్చిన పురికొల్పు మాటలను మీరు మరచిపోయారు.

—నా కుమారుడా, ప్రభువుచేయు శిక్షను తృణీకరించకుము, ఆయన నిన్ను గద్దించినప్పుడు విసుకకుము, ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును అని కుమారులతో సంభాషించినట్లు మీతో సంభాషించు ఆయన హెచ్చరికను మరచితిరి. (హెబ్రీయులకు 12:5-6)

## ఆత్మీయ తర్ఫీదు

పురుషుని అధికారం విషయంలో ముఖ్యమైన అంశం ఆత్మీయ శిక్షణ/తర్బీదు, పర్యవేక్షణ. మనము (వాల్యూమ్) 3వ సంపుటి, పాఠం 9లో వీటిలో కొన్నింటిని చూశాము. మొదట, ఒక పురుషుడు ప్రార్థన ద్వారా దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయడం ద్వారా ప్రతిరోజూ క్రీస్తులో నివసిస్తూ దీనిని చేస్తాడు. తరవాత అతని భార్యతో ఆత్మీయ విషయాలను వినడము, ఆమెకు సహాయం చేయడం, ఆమెతో చర్చించడం ద్వారా రోజువారీ అభ్యాసంలో చేస్తాడు.

భర్త తన భార్య యొక్క సంరక్షణ గురించి శ్రద్ధ వహించాలి, దానిలో అత్యంత ముఖ్యమైనది ఆమె ఆత్మీయ ఎదుగుదల మరియు భక్తి జీవితం. పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. అటువలె క్రీస్తుకూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోష మైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తనయెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానముచేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను(ఎఫెసీ 5:25–26)

ఒక పురుషుని యొక్క బాధ్యతలో మరొక అంశం అతని పిల్లలకు తర్ఫీదు ఇచ్చుట, క్రమశిక్షణలో పెట్టుట. మళ్ళీ, క్రమశిక్షణకు సంబంధించిన నమూన కేవలం దేవుని వాక్యంలో మాత్రమే కనుగొనబడుతుంది. రోజువారీగా వాక్యముతో సమయం గడపుట, ప్రార్థన చేయుట అవసరం. ఇది ఒక వ్యక్తే చేసే పని కాదు అయితే భార్యాభర్తలుగా, చర్చించుకోవడంలోను, ప్రార్థనలలో కలిసి గడిపే సమయం కూడా అవసరం. ఇదంతా దేవునితోను ఒకరితో ఒకరు ప్రేమపూర్వకమైన సంబంధాన్ని కలిగి ఉన్న సందర్భంలో జరుగుతుంది.

ఈ సమర్పణ, అధ్యయనం, విధేయత అన్నీ దేవుని పట్ల ప్రేమతో చేసే పని, ఆయన మనల్ని ప్రేమిస్తున్నాడని మనకు మంచినే కోరుకుంటున్నాడని నమ్ముతూ చేయాలి. ఒక వ్యక్తి తన భార్యబిడ్డలను శిష్యులుగా చేయడం, వారు దేవునిలో, ఆయన వాక్యంలో ఎలా కట్టుబడి ఉండాలో వారు నేర్చుకొనుటకు సహాయం చేయడం అనేది నిత్యత్వానికి పెట్టుబడి. అది దేవుని రాజ్యానికి ఫలాలను అందించాలని మనకు ఒక ఆజ్ఞ.

తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువుయొక్క శిక్షలోను బోధలోను వారిని పెంచుడి. (ఎఫెసీయులకు 6:4)

1988లో దేవుడు నాతో ఇలా మాట్లాడినది నాకు గుర్తుకొస్తుంది: ‘‘క్రెయిగ్, నీ మొదటి పరిచర్య నీ కుటుంబం.’’ నేను అనుకున్నాను, ‘‘సరే, నేను దీనిని ఎలా కోల్పోయాను?’’ కాబట్టి నేను వారానికోసారి బైబిలు అధ్యయనం నా పిల్లలకు నేర్పించడం మొదలుపెట్టాను. నా కుమార్తె అందరిలో చిన్నది, దాదాపు ప్రతి రాత్రి మేము వాక్యధ్యానంలో కొరకు ఆమెతో సమయం గడిపెవారము.

ఈ విషయంలో నేను దేవునికి విధేయత చూపడం వల్ల కలిగే ఆశీర్వాదాలను నేను చూశాను. ఇప్పుడు ఎదిగిన నా పిల్లలు తీసుకుంటున్న జీవిత నిర్ణయాలు మా ఊహించిన దానికంటే ఎక్కువగా నా భార్యను, నన్ను ఆశీర్వదించాయి.మొదటి తిమోతి 3:4 ఇలా చెపుతుంది., "సంపూర్ణమాన్యత కలిగి తన పిల్లలను స్వాధీనపరచుకొనుచు, తన యింటివారిని బాగుగా ఏలువాడునై యుండవలెను." పాలించడం అంటే "నిర్వహించడం." మన పిల్లలు మన అధికారానికి లోబడుతున్నారని, మన భార్యలను గౌరవిస్తున్నారని, మన తర్ఫీదును అంగీకరిస్తున్నారని మనము నిర్ధారించుకోవాలి. దేవుడు దీనిని చేయుటకు మనలను పిలిచాడు.

# పాఠం 5

# గృహం యొక్క యాజకులు

భర్తగా మీరు ఒక సంఘానికి యాజకుడుగా ఉన్నట్లే, మీరు మీ ఇంటికి యాజకుడివి. ఈ ముఖ్యమైన పాత్ర నిజంగా మీ భార్యకు, పిల్లలకు పరిచర్య చేస్తుంది. మీరు దేవుని వాక్యం నడిపిస్తున్న రీతిగా మీ విధిని నిర్వర్తించినప్పుడు, మీరు ఆయనను సేవించుట మాత్రమే కాకుండా మీ భార్యబిడ్డలకు కూడా సేవ చేస్తున్నారు. మీరు ఎప్పుడైనా మిమ్మల్ని మీరు యాజకులనుగా చూసుకున్నారా? మనము ఆరు అంశాలను పరిశీలిద్దాం.

భార్యా, ఒక సహాయకురాలిగా, మీ భర్త కుటుంబానికి నాయకుడిగా యాజకునిగా మీ భర్త పట్ల దేవుని చిత్తాన్ని మీరు తప్పక తెలుసుకోవాలి. చాలా మంది పురుషులకు మంచి మాదిరి లేదు, వారు ఏరకమైన శిష్యత్వం చేయలేదు. అయితే విజ్ఞాపన ప్రార్థనలో శక్తి ఉంది. ఈ అంశాలను తెలుసుకోండి, తద్వారా మీరు అతని కొరకు ప్రార్థనలో విజ్ఞాపన చేయవచ్చు.

**యాజకత్వము గూర్చిన ఆరు అంశాలు**

**మొదటిది,** మీ రోజువారీ మౌనధ్యాన సమయం అవసరం. ఇది ప్రభువుతో మీరు గడుపే వ్యక్తిగత సమయం, మీరు ఎమైయున్నారో మిమ్మల్ని మీరు అంగీకరించడము, ప్రతి రోజు మీకు మీ కుటుంబానికి ఆయన మార్గదర్శకత్వం, బలము అవసరమని దేవునికి చూపించు సమయము ఇది.

మీ అనుదిన మౌనధ్యాన సమయము యొక్క ప్రాముఖ్యత గురించి నేను మీకు తగినంతగా బోధించలేను. ప్రతిరోజు నేను ప్రభువుతో ఒంటరిగా ఉండటాన్ని ఎంచుకుంటాను, నేను ఆయనను ఘనపరుస్తున్నాను నన్ను నేను గుర్తు చేసుకుంటాను, " దేవా నాకు నువ్వు కావాలి. నువ్వు లేకుండా నేను చేయలేను." నేను గత ముప్పై ఏళ్ల అనుభవంపై ఆధారపడలేను. ఆయన నాకు ఇంతకు ముందు ఇచ్చిన జ్ఞానంపై నేను ఆధారపడలేను. నేను ఆయన అనుదిన కృప మీద తప్ప మరిదేని పైన ఆధారపడలేను. కాబట్టి నేను ప్రతిరోజూ ఆయన వద్దకు వెళ్లి అంతకన్నా ముఖ్యమైనది ఏమీ లేదని నిరూపిస్తాను. దేవుడు నన్ను పిలచిన భర్తగా, తండ్రిగా ఉండాలంటే ఆయన కృప నాకు కావాలి. మీ అనుదిన మౌనధ్యాన సమయం ఒక ఉదాహరణగా ఉన్నదా? మీరు మీ ఇంట్లో క్రీస్తును మహిమపరుస్తున్నారా?

**రెండవది,** మీ ఉదాహరణ ఒక ప్రేరణ. ఒక కాపరి గారు తన మంద ముందు నీతిమంతుడిగా ఎలా ఉంటాడో, అలాగే తన కుటుంబంలో ప్రభువుకు నమ్మకమైనవారిగా ఉండేందుకు పురుషులు ఆదర్శంగా ఉండాలి. మనమందరం దేవుణ్ణి మహిమపరచడంలో విఫలమవుతాము, అయితే మీరు మీ ప్రవర్తనలో దేవునికి ప్రాతినిధ్యం వహించడంలో విఫలమైనప్పుడు మీరు ఏమి చేస్తారు?

దేవుణ్ణి మహిమపరచడం అంటే మన భార్యబిడ్డలు ముందు యేసును ఉదాహరణగా చూపని ప్రవర్తన, మాట లేదా పని గూర్చి మనము సాకులు చెప్పకుండుట. ఒక వ్యక్తి తన పాపాన్ని ప్రభువుకు యదార్థంగా ఒప్పుకొంటున్నప్పుడు, అతని ప్రవర్తన విషయమై క్షమించమని తన భార్య, పిల్లలను కోరినప్పుడు, అతను దేవుడు తనను పిలిచిన యాజకత్వానికి ఉదాహరణగా ఉంటున్నాడు.

**మూడవది,** మీరు నిరంతరం, క్రమం తప్పకుండా ప్రార్థన చేయుటకు పిలవబడ్డారు. ప్రతిరోజూ మీ భార్యతో కలిసి ప్రార్థించడానికి నిబద్ధతతో ఉండండి. ఇది దేవుని శక్తిని మీ జీవితంలోకి తీసుకువస్తుంది. చాలా మంది పురుషులు ఈ విషయంలో పోరాడుతున్నారు, ఎందుకంటే వారు గతాన్ని లేదా వారి తప్పులను చూసుకుంటూ, తాము తగినవారము కాదని భావిస్తారు. ఆ విషయాలను చూడకండి. దేవునికి విధేయత చూపి ముందుకు సాగిపోండి. రాత్రిపూట మీ పిల్లలతో కలిసి ప్రార్థించడం కూడా దీనిలో భాగమే.

**నాలుగవదిగా**, మీ పిల్లలను శిష్యులుగా చేయండి. దీనిని ఎలా చేయాలో మీకు తెలియకపోతే, పిల్లలను పెంపకం గూర్చిన సామాగ్రి కోసం మా వెబ్‌సైట్‌కి వెళ్లండి. శిష్యులనుగా చేయుట అనేది దేవుని వాక్యం ద్వారా పిల్లలను కలుసుకోవడం వారికి మార్గనిర్దేశం చేయడం, దానిని వారి అవగాహన స్థాయిలో ఉంచాలని గుర్తుంచుకోవడం.
అనగా మీరు వారి పర్యవేక్షకునిగా, వారిలోని ఆత్మీయ సమస్యలు లేదా బలహీనతలను గుర్తించిన విషయాలపై లేఖనాలను కేంద్రీకరించడము ముఖ్య అంశం. వారి చిన్నతనం యొక్క భయాలు, ఆలోచనలను ఓపికతో వినడం, ఎల్లప్పుడూ వారిని గౌరవించడము, వారి మూర్ఖత్వం నుండి విముక్తి చేయడము, ఈ లోక ప్రభావాల నుండి వారిని సంరక్షించడం అంతా మీ పని.

ఈ రీతిగా ప్రేమతో వారిని బాధ్యతాయుతమైన యుక్తవయస్సులోకి వారిని మార్గనిర్దేశం చేసేందుకు వారి జీవితాలలో దేవుడు మిమ్మల్ని ఎంచుకున్నాడని మీరు వారికి నిరూపిస్తారు. ఇది తిరుగుబాటు కాలాలలో వారితోనే ఉంటుంది.

**ఐదవది,** దేవుడు ఇలా అంటున్నాడు, "మనం కలిసి ఉండటాన్ని విడిచిపెట్టడం లేదు" (హెబ్రీయులు 10:25). దీనర్థం కుటుంబం స్థిరంగా బైబిలును విశ్వసించె సంఘానికి హాజరవ్వాలని, స్నేహితులందరి నుండి ప్రయోజనం పొందడం, సహవాసం కలిగియుండడం, బోధలోను, కార్యక్రమాలలో పాల్గొనుట.

సంఘం అనేది విశ్వాసులు క్రీస్తును గూర్చిన జ్ఞానంలో వృద్ధి చెందడానికి, ఒకరినొకరు సేవించుకోవడానికి, ఆయన చిత్తాన్ని చేయడానికి మనల్ని సన్నద్ధం చేయునట్లు మనకు సహాయం చేయడానికి దేవుని రూపకల్పంలో ఒక భాగం (ఎఫెసీయులకు 4:12-16). మీరు ఇందులో నాయకులుగా ఉన్నారు, ఆదివారం ఉదయం మీరు క్రీడలు చూడాలనుకుంటే లేదా ఇతర అనవసరమైన కార్యకలాపాలలో పాల్గొనాలనుకుంటే సిద్ధపాటును మీ భార్యకు వదిలివేయడం కాదు, జ్ఞాపకం ఉంచుకోండి, మన సొంత స్వార్థపూరితమైన కోరికల కంటే దేవునికి మొదటి స్థానం ఇవ్వడం ద్వారా మాదిరిగా నడిపించడం మన బాధ్యత.

**ఇక్కడ దేవుడు ఏమి చెపుతున్నాడో వివరించండి.**

కొందరు మానుకొను చున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగుచేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము. (హెబ్రీయులకు **10:24-25**)

---

---

---

**ఆరవది,** దేవునికి ఆర్థిక గృహనిర్వాహకత్వము ముఖ్యం. బడ్జెట్‌ను రూపొందించడం అనేది మీరు మీ భార్యతో కలసి చేయవలసిన పని. వైవాహిక జీవితంలో ఆర్థిక విషయాలు పెద్ద సమస్యగా మారవచ్చు. ఓ యువ జంట కౌన్సెలింగ్ కోసం వచ్చారు. ఆర్థిక రంగంలో తన నాయకత్వానికి భార్య లోబడటలేదని భర్త చెప్పాడు. కొంచెం దర్యాప్తుచేసిన తరువాత, ఆర్థికమైన విషయాలలో ప్రణాళిక ఉందా అని అడిగాను.

.

అతని భార్య, "లేదు, మేము ప్రతి నెలా మాకు తక్కువగా వస్తాది. ఆర్థికమైన విషయాలలో ప్రణాళిక లేదు, ఇప్పుడు అతను తిరిగి పాఠశాలకు వెళ్లాలనుకుంటున్నాడు. నేను నా ఆందోళనలను వినిపించాను, అయితే అతను నమ్మకం ఉంచమని చెప్పాడు. ఆర్థికమైన విషయాలలో ప్రణాళికను వ్రాయడానికి నేను వారికి కొంత పని ఇచ్చాను, అందులో ఆర్థిక భద్రత కూడా ఉంటుంది. డబ్బు నిర్వహణకు ఒక ప్రణాళిక అవసరం. ఇది విశ్వాసం గురించి తప్పుడు, నిర్లక్ష్య ఆలోచనల ఆధారంగా కాదు.

**ఒక నాయకుడు సమకూరుస్తాడు.**

**ఈ వచనాన్ని ధ్యానించి, ఇది భర్తగా మీ బాధ్యతను ఎలా ప్రభావితం చేస్తుందో ధ్యానించండి.**

ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటివారిని, సంరక్షింపక పోయినయెడల వాడు విశ్వాసత్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడైయుండును. (**1** తిమోతికి **5:8**)

---

---

---

**వాస్తవ అంశం**

సమకూర్చడం-ప్రోనోయో (గ్రీకు). జాగ్రత్తగా ఆలోచించడం, ఆలోచించడం, పరిగణలోకి తీసుకోవడం, శ్రద్ధ వహించడం, సామరస్య పూర్వకంగా ముందుగా ఆలోచించడం, మరొకరికి అందించడంలో శ్రద్ధ వహించడం.5

సమకూర్చడం అను ఈ నిర్వచనంలో, దేవుడు భర్తలపై చాలా బాధ్యతను ఉంచాడు. ఇది సిద్ధమైన మనస్సుతో ప్రారంభమై, కార్యాచరణతో ముగుస్తుందని గమనించండి. ఒక వ్యాఖ్యాత ఇలా అంటున్నాడు, "ఒకరి సొంత కుటుంబం కోసం సమకూర్చడం అనేది అత్యంత ప్రాముఖ్యమైన ఆత్మీయ విషయం. ఈ విధంగా సువార్తను పాటించడంలో వైఫల్యమౌవుట విశ్వాసాన్ని తిరస్కరించినట్లే." 6 మీరు మీ కుటుంబానికి ఏర్పాటుచేయాలి.

కొంతమంది పురుషులు అయితే సోమరిగా ఉంటారు లేదా దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తారు, ఈ విషయంలో ఆయనకు నమ్మకంగా సేవ చేయడం లేదు. ఇతర పురుషులు వారి భార్యబిడ్డల కంటే ఆర్థిక విషయాలను, ఆర్థిక లక్ష్యాలను మొదటి ప్రాధాన్యతగా మార్చారు.

ధనవంతులైన పురుషులు స్వయం సమృద్ధిగా, స్వనీతిమంతులుగా మరియు ఆధ్యాత్మికంగా అంధులుగా ఉంటారు, ఎందుకంటే డబ్బు వారికి తప్పుడు భద్రత, అధికార భావాన్ని ఇస్తుంది. దిగువ లేదా మధ్యతరగతి ఆదాయ గుంపులలో పురుషులు కొన్నిసార్లు ఎదగడానికి చాలా కష్టపడతారు, ఆశయం కలిగి ఉంటారు, గనుక వారు చాలా బిజీగా ఉన్నారని, వారి ఉద్యోగం ముఖ్యమని, వారి కుటుంబాలకు సంబంధించిన విషయాలకు కట్టుబడి ఉండటానికి వారికి సమయం లేదని అనుకుంటారు.

అయితే దేవుని వాక్యం మీ ప్రాధాన్యతలను నిర్దేశిస్తుంది. మీ భార్యను ప్రేమించడానికి, ఆదరించడానికి, పోషించడానికి, మీరు కలిసి లోకములోకి తీసుకువచ్చిన పిల్లలను పెంచడానికి సమయం వెచ్చించవలసి ఉంటుంది.

మీరు వారానికి డెబ్బై గంటలు మీ సొంత రాజ్యాన్ని నిర్మించుకోవడానికి, సంపదను వెంబడిస్తూ, ఈ సత్యాలను అమలు చేయడానికి ఇష్టపడకపోతే, మీరు దేవుడు మీకు ఇచ్చిన బాధ్యతను విస్మరిస్తున్నారు. ఆర్థిక లాభాలంతా మీకు గొప్ప బాధ, నష్టాన్ని కలిగిస్తాయి. మీ పిల్లలు దేవుని నుండి దూరంగా వెళ్ళిపోవచ్చు లేదా మీరు నిర్లక్ష్యంతో మీ వైవాహిక జీవితాన్ని నాశనం చేసుకోవచ్చు.

**లోతుగా తవ్వు**

మన ఆర్థిక విషయాలకు మనం అన్వయించుకోవాలని యేసు కోరుతున్న బైబిలు సూత్రాలను గుర్తించండి.

ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండనేరడు; అతడు ఒకని ద్వేషించి యొకని ప్రేమించును; లేదా యొకని పక్షముగానుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు. (మత్తయి 6:24)

కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును. (మత్తయి 6:24)

మన ప్రాధాన్యతల విషయమై మనం ఆయన వైపు చూడాలని దేవుడు చెపుతున్నాడు. మన ఉద్యోగాల విషయంలోనూ, మన దిశానిర్దేశం గురించి, వస్తున్న అవకాశాల విషయంలో మనం ఆయనను నమ్మాలి. మనము ఈ విషయాలన్నిటిలో నమ్మకంగా ఉండాలి, అయితే మా కుటుంబాలను విడిచిపెట్టి ఇవిచేయమని కాదు.

**దేవుడు మనకు అవసరమైన వాటిని అందజేస్తాడు/అనుగ్రహిస్తాడు.**

యేసుక్రీస్తు దాసుడును అపొస్తలుడునైన సీమోను పేతురు, మన దేవునియొక్కయు రక్షకుడైన యేసుక్రీస్తుయొక్కయు నీతినిబట్టి, మావలెనే అమూల్యమైన విశ్వాసము పొందినవారికి శుభమని చెప్పి వ్రాయునది.తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసునుగూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక.ఆ మహిమ గుణాతిశయములనుబట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను. (2 పేతురు 1:1-4)

దేవుడు తన చిత్తాన్ని నెరవేర్చడానికి మనకు అవసరమైన ప్రతి ఆత్మీయ బహుమతిని ఇచ్చాడని చెపుతున్నాడు. అవును, మనం ప్రతిరోజూ ఆయనతో నివసించాలి, సమయం గడపాలి. అవును, మనము ఆయనలా ఉండాలని ఆకాంక్షించాలి. అవును, మనం ఆయన వాక్యాన్ని పరిశోధించి, ఆయన మన నుండి ఏమి ఆశిస్తున్నాడో తెలుసుకోవాలి. ఆ పని చేయుట మన భాగమే, అయితే దేవుడు మనల్ని దైవిక శక్తితో నింపుతానని వాగ్దానం చేస్తున్నాడు, తద్వారా మనము దైవిక నాయకులుగా ఉండగలుగుతాము.

ఇతరులు క్రీస్తును మీలో చూడాలని మీరనుకుంటున్నారా? ఎందుకంటే మీ వైవాహిక జీవితం క్రీస్తుకు తన సంఘంతో ఉన్న సంబంధానికి ఒక ఉదాహరణగా ఉండాలి. మీ పిల్లలు ఎక్కడికి వెళ్లినా వారు ఇతరులకు ఆశీర్వాదంగా ఉండునట్లు వారు ఆశీర్వదించబడాలని మీరు కోరుకుంటున్నారా? దేవుడు మీలో చేసిన కార్యాన్ని బట్టి మీ కుటుంబం నిజంగా దేవుణ్ణి నమ్మి, సేవించాలని మీరు కోరుకుంటున్నారా?

ఒక తండ్రి పిల్లలు లోకం చేత పరీక్షించబడిన తరువాత కూడా "దేవుడు మా గృహంలో ఏమి చేస్తున్నదానికి సాతాను ఇవ్వచూపేది ఏదీ దాని సమీపానికి రాదు'' అని వారు చెప్పడం చూసిన అతడు ఎంతో గొప్పగా ఆశీర్వదించబడ్డాడు. . పిల్లలు తమ తండ్రి ద్వారా ప్రవహించే దేవుని ప్రేమ యొక్క శక్తిని చూసినప్పుడు మరియు ఇంటిలో అతని దైవిక నాయకత్వం ద్వారా ఆశీర్వదించబడినప్పుడు, అది వారికి సంతృప్తి నిస్తుంది. "నాకు కావాలి" అని చెప్పే మనలో ప్రతి ఒక్కరిపై దేవుడు తన శక్తిని, ఆశీర్వాదాన్ని కురిపిస్తాడు.

గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలోనుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసు క్రీస్తుద్వారా తన దృష్టికి అనుకూలమైనదానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్త ప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. యేసుక్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగునుగాక. ఆమేన్. (హెబ్రీయులకు **13:20-21**)

తదుపరి అధ్యయనం కోసం మరియు మీ వివాహానికి దేవుని ఉత్తమమైన వాటి నుండి మిమ్మల్ని నిలువరించే కోటలను గుర్తించడానికి, అనుబంధం యమ్: ''సాధారణమైన ఆటంకాలు'' పూర్తి చేయండి.

**కలిసి ప్రార్థించండి**

యాకోబు 4:2-3 దేవుని చిత్తానుసారముగా మనము అడగాలని చెపుతుంది. ఆయన చిత్తానుసారముగ మనం ఏదైనా అడిగినా, దానిని నెరవేరుస్తానని వాగ్దానం చేసాడు. ఇప్పుడు దేవుడు మనలలు దైవభక్తిగల నాయకుడిగా ఉండాలని కోరుకుంటున్నాడని మీరు తెలుసుకొనియుండగా, దానిని నమ్మండి, మీరు చేయలేరని నిరుత్సాహపరచే ప్రతి ఆలోచనను గద్దించండి.
జ్ఞాపకం ఉంచుకోండి. మీరు ఎలా పెరిగారు, రక్షణకు ముందు మీరు ఎమైయున్నారు, లేదా ఇప్పటి వరకు మీరు చేసిన తప్పులు కూడా పరిగణించవలసిన అవసరం లేదు. దేవుని వాత్సల్యత ప్రతిరోజూ కొత్తదిగా ఉంటుంది, ఆయన మిమ్మల్ని క్షమిస్తానని, ఆయన మిమ్మల్ని చేయమని పిలిచిన ప్రతిదాన్ని చేయడానికి మీకు కృపను అనుగ్రహిస్తానని వాగ్దానం చేస్తున్నాడు.

**జంటగా కలిసి ప్రార్థిస్తూ వీటన్నిటిని ఇప్పుడే ప్రభువు దగ్గరకు తీసుకెళ్లండి.**

ప్రభువైన యేసూ, మేము పాపులుగా ఉన్నప్పుడు మమ్మల్ని ప్రేమించి, మా రక్షణ కోసం ప్రార్థించినప్పుడు మమ్మల్ని అంగీకరించినందుకు మీకు వందనాలు. దేవా ఇటువంటి అద్భుతమైన, బృహత్తరమైన పనికి అనగా మా వైవాహిక జీవితము కొరకు మా గృహము కొరకు మీ ప్రణాళికను అనుసరించడానికి మమ్మల్ని పిలిచినందుకు ఇప్పుడు మేము నిన్ను స్తుతిస్తున్నాము. తండ్రీ, మీరు కోరిక ప్రకారము నడిపించడానికి, అనుసరించడానికి మమ్మల్ని నమ్మకస్తులుగా చేయండి. దీనిని మా అంతట మేమే చేయలేమని మీ కృప ద్వారానే చేయగలమని మాకు తెలుసు. ప్రభువా సత్యానికి విధేయత చూపకుండా మమ్మల్ని అడ్డుకునే ఏవిధమైన సందేహాన్ని, భయాలను తొలగించండి. శత్రువు క్రియలను బంధించాలని, వాని అబద్ధాలను, మోసాలను బయలుపరచి, వాటి స్థానంలో మాకు దైవిక జ్ఞానమును నిరీక్షణను ఇమ్మని మేము నిన్ను ప్రార్థిస్తున్నాము. నిన్ను మహిమపరచాలని, ఈ ప్రత్యేక కుటుంబ పరిచర్యను అంగీకరించాలని మా ఆశ. ప్రభువా, మా జీవితాలలో ప్రతి విషయంలోనూ నీ చిత్తాన్నే జరగనీయండి. మమ్మల్ని స్వస్థపరచండి, భార్యాభర్తలుగాను మా పిల్లలతోను మా మధ్య సమాధానం ఉండునట్లు చేయండి. మా కుటుంబం ప్రతి విషయంలో మిమ్మును ఘనపరచి మహిమపరచును గాక! యేసు నామమును దీనిని అడుగుతున్నాము. ఆమెన్.

**వివాహం స్వీయ-మూల్యాంకనం**

మీ వైవాహిక జీవితం గురించి దేవుని ప్రణాళికను ఉద్దేశాలను తెలుసుకున్న తరువాత కూడ మీరు ఇంకా కష్టాలను అనుభవిస్తారు. ఆయన ప్రణాళిక నిజంగా పని చేస్తుందా లేదా అని మీరు ఆశ్చర్యపోవచ్చు లేదా మీ జీవిత భాగస్వామి సహకరించనందున మీరు నిరాశను అనుభవించవచ్చు.

ఇది జరిగితే, భయపడవద్దు లేదా లోక పద్ధతుల వైపు చూడకండి. పాత అలవాట్లకు మళ్ళీ వెనక్కి వెళ్ళకండి. దానికి బదులుగా, సమస్య యొక్క నిజమైన మూలాన్ని గుర్తించడానికి అనుబంధం క్యు: "వివాహం స్వీయ-మూల్యాంకనం" సమీక్షించండి, తరవాత ప్రతి అభ్యాస పుస్తకంలోని సూత్రాలను సమీక్షించండి.

# అనుబంధం యమ్ - సాధారణ అడ్డంకులు

దేవుడు కోరుకున్నట్లు పురుషులు నడిపించకపోవడం మరియు స్త్రీలు తమ భర్తలను అంగీకరించకపోవడం పట్ల, బైబిలు కొన్ని సాధారణ కారణాలను వెల్లడిస్తుంది. దిగువ జాబితా చేయబడిన ఒక అవరోధం లేక బలమైన ఆటంకము, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సమస్యలు కావచ్చు. ఈ రంగాల దేనిలోనైనా ప్రభువు మీతో మాట్లాడినట్లయితే, దానిని అంగీకరించి, ఆయన చిత్తానికి విధేయత చూపేలా మిమ్మల్ని బలపరచమని ఆయనను అడగండి. ప్రతి రంగానికి అమర్చిన ఖాళీలో మీ ఒప్పుకోలు మరియు ప్రార్థనలను వ్రాయండి.

**కారణం 1: క్షమించకపోవడం**

మీరు క్షమించవలసిన వ్యక్తిని దేవుడు మీకు గుర్తుకు తెచ్చాడా?
మనుష్యుల అపరాధములను మీరు క్షమించిన యెడల, మీ పరలోకపు తండ్రియు మీ అపరాధములను క్షమించును. మీరు మనుష్యుల అపరాధములను క్షమింపక పోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములను క్షమింపడు. (మత్తయి 6:14-15)
క్షమించడం అంటే ఇవి కాదు:
నేరస్థుడు తాను చేసిన తప్పును అంగీకరించుట
నేరస్థుడు క్షమాపణను కోరడం
అపరాధి మీ క్షమాపణను అంగీకరించడం, లేదా
సంబంధం పునరుద్దరించబడడం లేదా పునరుద్దరించబడడం.

**కారణం 2: మోసం**

మనము క్రీస్తుకు అవిధేయత చూపి, ఆయనలో మనమెవరని అనుమానించేలా సాతాను మనలను శోధిస్తాడు.

మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని, దేవుని ఎదుట దుర్గములను పడద్రోయజాలినంత బలముకలవై యున్నవి. మేము వితర్కములను, దేవునిగుర్తింది జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్టు చెరపట్టి ఉన్నాము. (2 కొరింది 10:4-5)

**సాతాను మనకు వ్యతిరేకంగా మూడు సాధారణ వ్యూహాలను ఉపయోగిస్తాడు.**

**శారీరిక సంతృప్తి**

అబద్ధాలు, కాబట్టి మనము దేవుని వాగ్దానాలను అనుమానిస్తాము
మీరు మీ తండ్రియగు అపవాది సంబంధులు; మీ తండ్రి దురాశలు నెరవేర్చ గోరుచున్నారు. ఆదినుండి వాడు నరహంతకుడైయుండి సత్యమందు నిలిచివాడు కాదు; వానియందు సత్యమేలేదు; వాడు అబద్ధమాడునప్పుడు తన స్వభావము అనుసరించియే మాటలాడును; వాడు అబద్ధికుడును అబద్ధమునకు జనకుడునై యున్నాడు. (యోహాను 8:44)

**ఇతరులపై లేదా మనకు వ్యతిరేకంగా ఖండించడం లేదా ఆరోపణలు చేయడం**

కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు శాతాననియు పేరుగల ఆదిసర్పమైన ఆ మహా ఘటసర్పము పడద్రోయబడెను. అది భూమిమీద పడ ద్రోయబడెను; దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి. మరియు ఒక గొప్ప స్వరము పరలోకమందు ఈలాగు చెప్పుట వింటిని రాత్రింబగళ్లు మన దేవుని ఎదుట మన సహోదరుల మీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడియున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు శక్తియు రాజ్యమును మన దేవుని వాయెను; ఇప్పుడు అధికారము అయన క్రీస్తుదాయెను. (ప్రకటన 12:9-10)

**మన గతాన్ని తీసుకురావడం, క్రీస్తులో మనం ఎవరు అన్నదాన్ని మరుగునపెట్టడం**

కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను; సమస్తమును దేవుని వలననైయున్నవి; అయన మనలను క్రిస్తుద్వారా తనతో సమానపరచుకొని, ఆ సమాధాన పరిచర్యను మనకు అనుగ్రహించెను. అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధానవాక్యమును మాకు అప్పగించెను. కావున దేవుడు మా ద్వారా వేడుకొనినటు మేము క్రీస్తుకు రాయబారులమై దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా మిమ్మును బతిమాలుకొనుచున్నాము. (2 కోరింది 5:17-21)

**కారణం 3: హింస**

ఈ మార్పులు చేయడానికి మీరు మరియు మీ జీవిత భాగస్వామి కృషి చేస్తున్నప్పుడు, మీ జీవితానికి సంబంధించిన దేవుని పరిపూర్ణ ప్రణాళికలో భాగంగా శ్రమలను అంగీకరించి మరియు అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారా?

______________________________________________________________________________

మరియు ఆయనద్వారా మనము విశ్వాసమువలన ఈ కృపయందు ప్రవేశముగల వారమై, అందులో నిలిచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణకు బట్టి అతిశయ పడుచున్నాము. అంతే కాదు; శ్రమ ఓర్పును ఓర్పు పరీక్షను, పరీక్ష మిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందు అతిశయపడుచున్నాము. (రోమా 5:2-5)

______________________________________________________________________________

తప్పిదమునకై దెబ్బలు తినినప్పుడు మీరు సహించినయెడల మీకేమి ఘనము? మేలుచేసి బాధపడునప్పుడు మీరు సహించిన యెడల అది దేవునికి హితమగును; ఇందుకు మీరు పిలువబడితిరి క్రీస్తు కూడా మీకోసం బాధపడి, మీరు తన అడుగుజాడలయందు నడుచుకొనునట్లు మీకు మాదిరి యుంచి పోయెను. (1 పీటర్ 2:20-21)

**కారణం 4: స్వార్థం**

అది మన మన మార్గము కాదు అయితే, ఆయనది. మన సమయం కాదు అయితే, ఆయనది. ముందుకు సాగండి.
[ప్రేమ] స్వప్రయోజనమును విచారించుకొనదు. (1 కోరింది 13:5)

______________________________________________________________________________

మరియు అయన అందరితో ఇట్లనెను, ఎవడైనను నన్ను వెంబడింప గోరినయెడల తన్ను తాను ఉపేక్షించుకుని, ప్రతిదినము తేన సిలువను ఎత్తికొని నన్ను వెంబడింపవలెను. (లూకా 9:23)

ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్న దమ్ములనుఅక్క చెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు. (లూకా 14:26)

దేవుని యొక్క ప్రాధాన్యతల నుండి, దేవునికి చెందనటువంటి మీ యొక్క గత వైఫల్యాలు, లోకాశలు లేక స్వార్థపూరిత కోరికల వైపు మీ దృష్టిని మళ్లించాలని సాతాను కోరుకుంటున్నాడు.

### దేవుడు మనలను పరీక్షించి శుద్ధి చేస్తాడు

సువార్తను మాకు అప్పగించినందుకు యోగులమని దేవునివలన ఎంచబడినవారమై, మనుష్యులను సంతోషపెట్టువారము కాక మన హృదయములను పరీక్షించు దేవునిని సంతోషపెట్టు వారమై బోధించు చున్నాము. (1 థెస్సలొనీక 2:4)

వెండిని శోధించి నిర్మలము చేయువాడైనట్టు కూర్చునియుండును, లేవీయులు నీతిని అనుసరించి యెహోవాకు నైవేద్యములు చేయునట్లు వెండి బంగారములను నిర్మలము చేయు రీతిని అయన వారిని నిర్మలము చేయును. (మలకి 3:3)

### శారీరిక సంతృప్తి

దేవుడు మన హృదయాలను పరీక్షిస్తాడని మరియు శుద్ధి చేయడం ద్వారా మనలను బాగు చేస్తాడని చెప్పాడు. ఇది ఒక ప్రక్రియ, ఒక పర్యాయ సన్నివేశం కాదు. ఆయన పరీక్ష మనలోని పాపాన్ని బహిర్గతం చేస్తున్నందున, మనం ఆయనతో ఒప్పుకోవాలని మరియు మన పాపపు మార్గాలను తిరస్కరించి, ప్రతిరోజు ఆయనలో నివసించడానికి మరియు ఆయనను వెంబడించడానికి కట్టుబడి ఉండాలని ఆయన కోరుకుంటాడు.

ఆయన వాక్యములో ఉండుట, మరియు వినయముగా ప్రార్థనలో వచ్చి, క్రీస్తు యొక్క స్వరూపముగా రూపాంతరం చెందెదమని కోరడం మన వంతు. మనం విధేయతతో నడుచుకున్నప్పుడు, మనం ఆయనను మహిమపరచగలిగేలా ఆయన పని చేస్తాడు. మనం ప్రతిదీ పరిపూర్ణంగా చేయడం వల్ల మనం పరిపూర్ణులమని దేవుడు చెప్పడు, అయితే మనం ఆయనపై సంపూర్ణంగా స్థిరపడిన హృదయంతో నడిచినప్పుడు మనం పరిపూర్ణంగా ఉంటాము.

నా యింట యదార్థ హృదయముతో నడచుకొందును (కీర్తన 101:2)

ఒక ''పరిపూర్ణ హృదయం'' అనేది దేవుని వైపు దృఢంగా నిర్దేశించబడిన హృదయం మరియు మన మార్గాలన్నింటిలో ఆయనకు నచ్చే విధంగా నడవడానికి ప్రేమతో ప్రేరేపించబడుతుంది. ఇందులో మనం ఆయనను మహిమపరుస్తాము. ఆయన కోరుకున్నట్లు మీ ఇంటిలో నడవడానికి "పరిపూర్ణ హృదయం" కోసం ప్రభువును కోరుతూ ఒక ప్రార్థన రాయండి.

**దిగువ వచనాలను చదివి, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

తన మహిమనుబట్టియు, గుణాతిశయమునుబట్టియు, మనలను పిలిచినవాని గూర్చిన అనుభవజ్ఞానమూలముగా అయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసినవాటిన్నంటిని మనకు దయచేయుచున్నందున, దేవునిగూర్చినట్టియు మన ప్రభువైన యేసునుగూర్చినట్టియునైన అనుభవజ్ఞానమువలన మీకు కృపయు సమాధానమును విస్తరించునుగాక. ఆ మహిమ గుణాతిశయమునుబట్టి అయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుటవలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్టు వాటిని అనుగ్రహించెను. ఆ హేతువుచేతనే మీమట్టుకు మీరు పూర్ణజాగ్రత్తగలవారై, మీ విశ్వాసమునందు సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును, జ్ఞానమునందు అశానిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును, సహనమునందు భక్తిని, భక్తియందు సహోదరప్రేమను, సహోదర ప్రేమయందు దయను అమర్చుకొనుడి. అవి మీకు కలిగి విస్తరించినయెడల అవి మన ప్రభువైన యేసుక్రీస్తునుగూర్చిన అనుభవజ్ఞానవిషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలు లైనను కాకుండా చేయును. ఇవి ఎవనికి లేకపోవునో వాడు తేన పూర్వపాపములకు శుద్ధి కలిగిన సంగతి మరచిపోయి, గ్రుడ్డివాడును దూరదృష్టిలేనివాడునగును. అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు. ఆలాగున మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా అనుగ్రహింపబడును. (2 పేతురు 1:2-11)

ఈ అదనపు వచనాలను కూడా పరిశీలించండి: కీర్తనలు 73:23—24; 91:1—2; 103:8—18;

సామెతలు 3:5—6;

మత్తయి 11:28-30;

రోమా 8:28—39; 1

కొరింథీ 10:13; 2

కొరింథీ 5:17; 9:8;

ఎఫెసి 6:10-12;

ఫిలిప్పీ 4:6—7;

తీతుకు 3:4—6;

యాకోబు 1:2—4;

1 పేతురు 5:6—7.

దేవుడు మీకు ‘‘అమూల్యములును మరియు అత్యధికమైన వాగ్దానాలు’’ అనుగ్రహించాడని మీరు నమ్ముతున్నారా? వాటిని జాబితా చేయండి.

ఆయన దైవిక స్వభావం ద్వారా, మనం ధైర్యవంతులము, విజయం సాధించాము మరియు ఆయన చిత్తాన్ని చేయగలము. ఆయన పిలుపును బట్టి మనము, మంచి నాయకులు, భర్తలు, తండ్రులు, భార్యలు మరియు తల్లులుగా మారవచ్చు.

నన్ను బలపరచువానియందే నేను సమస్తమును చేయగలను.(ఫిలిప్పి 4:13). మన ప్రార్ధనద్వారా కాదు, ఎందుకంటే మనలో ఏ మంచి లేదు.

ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవని యందు నిలిచి యుండునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. (యోహాను 15:5)

**కేవలం అయన కృపద్వారానే మనం విజయం సాధిస్తాం.**

‘‘ మీకు సమాధానము కలుగునుగాక, తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నాను’’ అని మరల యేసు వారితో చెప్పెను. (యోహాను 20:21)

మన బలాన్ని మనం ఎక్కడ పొందుతాము, ఆ బలాన్ని మనం ఎలా సముచితం చేయాలి మరియు దాని ఫలితం ఏమిటో గుర్తించండి. దేవుడు మనకు కావలసినవన్నీ ఇస్తే, దానితో మనం ఏమి చేయాలని ఆయన కోరుకుంటున్నాడు?

ఓపికపట్టండి. నిరుత్సాహపడకండి. దేవుని వాక్యము మరియు ఆయన ఆత్మ ద్వారా క్రీస్తు యొక్క స్వరూపముగా రూపాంతరం చెందడానికి ప్రతిరోజూ మిమ్మల్ని మీరు అంకితం చేసుకోండి. మీరు విఫలమైనప్పుడు బాధ్యత వహించండి. అప్పుడు ఆయన చిత్తంలో స్థిరంగా నిలబడండి మరియు దేవుడు మీ జీవితంలో ఏమి చేస్తాడో చూడండి.

# అనుబంధం పి - నమ్మకము మరియు క్షమాపణ

దేవునికి మనలో ప్రతి ఒక్కరు సన్నిహితంగా తెలుసని, మన కార్యాలు మరియు ఆలోచనలు మనకు తెలియక ముందే ఆయనకు తెలుసునని కీర్తన 139 బోధిస్తుంది. యేసును ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించడం ద్వారా, మీ హృదయాన్ని దేవునికి తెరవకముందే మీరు వస్తారని ఆయనకు తెలుసు. దేవుడు ఎవరూ నశించిపోవడానికి ఇష్టపడడు; అయినప్పటికీ, స్వేచ్ఛా సంకల్ప సాధన ద్వారా, ఆయన ప్రతి వ్యక్తికి తనను తిరస్కరించే స్వేచ్ఛను ఇస్తాడు.

భూనివాసులందరు అయన దృష్టికి ఎన్నికకు రానివారు; అయన పరలోక సేనయెడలను భూనివాసులయెడలను తన చితము చొప్పున జరిగించువాడు; ఆయన చేయి పట్టుకొని నీవేమి చేయుచున్నావని ఆయనతో చెప్పుటకు ఎవడును సమర్థుడుకాదు. (దానియేలు 4:35)

యెహోవా, నీవు నన్ను పరిశోధించి తెలిసికొనియున్నావు, నేను కూర్చుండుట నేను లేచుట నీకు తెలియును నాకు తలంపు పుట్టకమునుపే నీయవు నా మనస్సు గ్రహించుచున్నావు. నా నడకను నా పడకను నీయవు పరిశీలన చేసియున్నావు; నా చర్యలన్నిటిని నీవు బాగుగా తెలిసికొనియున్నావు. యెహోవా, మాట నా నాలుకకు రాకమునుపే అది నీకు పూర్తిగా తెలిసియున్నది. (కీర్తన 139:1-4)

| |
|---|
| వాస్తవ అంశం<br>సార్వభౌమ్యం - అత్యున్నత శక్తి, అమితమైన జ్ఞానం మరియు సంపూర్ణ అధికారాన్ని కలిగి ఉండడం. |

దేవుడు ఆదాము మరియు హవ్వలను సృష్టించాడు మరియు మంచి చెడుల జ్ఞానవృక్ష ఫలమును తినవద్దు అన్న షరతును పెట్టాడు. అయితే వారు సాతానుచే మోసపోయి, అవిధేయతతో, ఆ చెట్టు ఫలాలను తినడానికి ఎంచుకున్నారు. ఇది సమస్త మానవాళికి పాప శాపాన్ని తెచ్చిపెట్టింది. ఆదాములో, దేవుడు మానవాళికి మంచిని ఎంచుకునే స్వేచ్ఛను ఇచ్చాడు, అయితే ఆయన చెడు వైపు మళ్లాడు. కాబట్టి క్రీస్తుపై విశ్వాసం ద్వారా ఇప్పుడు దేవుని పిల్లలుగా పునర్జన్మను ఎంచుకునే వారందరూ ఇప్పటికీ పడిపోయిన లోకంలో నివసిస్తున్నారు మరియు వారి చుట్టూ ఉన్న చెడు ద్వారా తాకబడ్డారు. దేవుడు తన పిల్లలను కష్టాలు మరియు చెడులన్నిటి నుండి రక్షించినట్లయితే, ప్రజలు సులభమైన జీవితం యొక్క హామీ ఇస్తేనే, ఆయనని ఆశ్రయించటానికి ప్రేరేపించబడతారు. యోబు జీవితానికి సంబంధించి ఇదే వాదన దేవునికి మరియు సాతానుకు మధ్య పరలోకంలో చారిత్రాత్మక ప్రదర్శన ప్రారంభమయింది. .

అంతట అపవాది యెహోవాతో ఇట్లనెను. యోబు ఊరకయే దేవునియందు భయభక్తులు కలవాడాయెనా? నీవు ఆయనకిని ఆయన యింటివారిని ఆయనకి కలిగిన సమస్తమునకును చుట్టూ కంచె వేసితివి గదా? నీవు ఆయన చేతిపనికి దీవించుచుండుట చేత అహాన్ని ఆస్థి దేశములో బహుగా విస్తరించుయున్నది.

అయినను నీవు ఇప్పుడు నీ చేయి చాపి ఆయనకి కలిగిన సమస్తమును మొత్తిన యెడల అతడు నీ ముఖము ఎదుటనే దూషించి నిన్ను విడిచిపోవును. (యోబు 1:9-11)

యోబు తన ఆస్తులను, ఆయన పిల్లలను, చివరకు ఆయన ఆరోగ్యాన్ని కోల్పోవడం ద్వారా ఆయన విశ్వాసాన్ని పరీక్షించడానికి దేవుడు సాతానును అనుమతించాడు. దేవుడు ప్రేమగల తండ్రి మరియు మన జీవితాలలోనికి చెడును తీసుకురాడు; అయినప్పటికీ, ఆయన ఉద్దేశ్యం కోసం మరియు మన అంతిమ మేలు కోసం, ఆయన మనల్ని శ్రమల ద్వారా తాకబడడానికి అనుమతిస్తాడు.

యోబు తన శ్రమలన్నిటిలో దేవుణ్ణి విశ్వసించడం కొనసాగించాడు, ఇది చివరికి ఆయన సృష్టికర్తతో లోతైన, మరింత సన్నిహిత సంబంధానికి దారితీసింది మరియు ఆశీర్వాదం యొక్క పూర్తి పునరుద్ధరణకు దారితీసింది.

**శారీరిక సంతృప్తి**

తనను శ్రమలకు ఎందుకు అనుమతిస్తున్నావని యోబు దేవుణ్ణి ప్రశ్నించాడు. యోబు 2:3లో దేవుడు యోబును నీతిమంతునిగా ప్రకటించాడు, కాబట్టి నా కెందుకుఈ శ్రమ అని అడిగాడు. అనేక అధ్యాయాల వరకు, ఆయన తన శ్రమల యొక్క కారణం గురించి బాధపడ్డాడు. దేవుడు ఎన్నడూ సూటిగా సమాధానం చెప్పలేదు అయితే యోబు దృష్టిని సృష్టిలో ప్రదర్శించబడే ఆయన శక్తి మరియు మహిమ వైపు మళ్లించాడు.

దేవుని గొప్పతనాన్ని లోతుగా అర్థం చేసుకోవడం ద్వారా యోబు అన్వేషణ చివరికి సంతృప్తి చెందింది. యోబు లాగానే, మనం శ్రమలు ఎదుర్కొన్నప్పుడు, మనము వివరణ కోసం చూస్తాము. అలాగే మన వివాహాలు, మరియు శ్రమలు చాలా ఎక్కువగా కనిపిస్తాయి. యోబు నుండి మనం నేర్చుకోగల అనేక పాఠాలలో ఒకటి, ‘‘ఎందుకు’’ అన్నది తప్పుడు ప్రశ్న. బదులుగా మనం దేవుణ్ణి ఏమిటి అని అడగాలి.

మీరు నాకు ఏమి బోధించడానికి ప్రయత్నిస్తున్నారు?
ఈ శ్రామల కాలంలో నా పట్ల నీ సంకల్పం ఏమిటి?

దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు; అయన ఎవరిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు నేను దేవునిచేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడవబడి మరులు కొల్పబడిన వాడై శోధింపబడును (యాకోబు 1:12-14)

అప్పుడు యోబు యెహోవాకు ఈలాగు ప్రతుత్తరమిచ్చెను. నీవు సమస్త క్రియలను చేయగలవనియు, నీవు ఉద్దేశించినది ఏదియు నిష్ఫలము కానేరదనియు నేనిప్పుడు తెలిసికొంటిని. వినికిడి చేత నిన్ను గూర్చిన వార్త నేను వింటిని, అయితే ఇప్పుడు నేను కన్నులారా చూచుచున్నాను. (యోబు 42:1-2, 5)

మీ జీవితంలో ఏదైనా భాగం దేవుని శక్తికి, జ్ఞానానికి లేదా అధికారానికి అతీతంగా ఉందా? ఎందుకు లేదా ఎందుకు కాదు?

మీ జీవితంలో ఎలాంటి పరిస్థితిని మీరు ఎదుర్కొంటారని దేవుడు ముందుగా తెలిసికోలేదు?

మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తి కలుగజేయవలనని దేవుడు తన చిత్త ప్రకారమైన సంకల్పమును బట్టి మనలను ముందుగా నిర్ణయించి అయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయము చొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు. (ఎఫెసీ 1:12)

నిరాశలు, ఇబ్బందులు, బాధలు మరియు శ్రమలకు మీరు ఎలా స్పందించాలి?

మనం పుట్టకముందే జరిగేదంతా భగవంతుడికి తెలిస్తే, ఆయన ముందస్తు జ్ఞానం ద్వారా, మనకు ఇచ్చిన జీవితాన్ని జీవించడానికి ఆయన కృప ద్వారా మనం ముందుగా నిర్ణయించబడ్డాము. దేవుడు శ్రమలను లేక చెడును మనల్ని తాకనివ్వడు లేదా మన చెడు ఎంపికలను నిరోధించడు, అయితే తనకు కట్టుబడి ఉన్నవారి జీవితంలో మంచి కోసం పని చేస్తానని వాగ్దానం చేస్తాడు.

దేవుని ప్రేమించువారికి అనగా అయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నావని యెరుగుదుము. దేవుడెవరిని ముందుగా ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను. (రోమా 8:28-29)

మిమ్మల్ని నిరాశపరిచిన తల్లిదండ్రులు, మిమ్మల్ని విడిచిపెట్టిన జీవిత భాగస్వామి, మిమ్మల్ని మోసం చేసిన స్నేహితులు లేదా ప్రియమైన వ్యక్తిని చంపిన తాగుబోతు డ్రైవరు పట్ల మీరు ద్వేషాన్ని కలిగి ఉండడాన్ని ఎంచుకోవచ్చు. లేదా సార్వభౌమాధికారం గల దేవునిపై మన విశ్వాసాన్ని ఉంచవచ్చు.

మనము క్రీస్తు వద్దకు వచ్చినప్పుడు, మన శాశ్వతమైన గమ్యంతో దేవుణ్ణి విశ్వసిస్తాము. మన గత మరియు ప్రస్తుత పరిస్థితులతో కూడా మనం ఆయనను విశ్వసించాలి. క్రీస్తు మన శ్రమలలో మరియు వాటి ద్వారా మనలను ఓదార్చు మరియు బలపరచగలడు మరియు చెడు నుండి మంచిని తీసుకురాగలడు. మన విశ్వాసం మరియు విధేయత ద్వారా మాత్రమే దేవుడు మనకు శాంతిని ఇవ్వగలడు మరియు మన ప్రభువైన యేసుక్రీస్తుకు ప్రశంసలు, ఘనత మరియు కీర్తిని తీసుకురాగలడు.

**ఈ వచనాల అర్థం ఏమిటో మరియు మీ వ్యక్తిగత పరిస్థితులకు వాటిని ఎలా అన్వయించవచ్చో వివరించండి.**

ఇందువలన మీరు మిక్కిలి ఆనందించుచున్నారు గాని, అవసరమును బట్టి నానా విధములైన శోధనలచేత, ప్రస్తుతమున్న కొంచెము కాలము మీకు దుఃఖము కలుగుచున్నది. నశించిపోవు సువర్ణము అగ్నిపరీక్షవలన శుద్ధపరచబడుచున్నది గదా? దానికంటే అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలచేత పరీక్షకు నిలిచినదై, యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణ మాయెను. (1 పేతురు 1:6-7)

## మా ట్రయల్స్ మరియు కష్టాలు

మన శ్రమలు మరియు కష్టాలు క్రైస్తవ జీవితంలో భాగమని దేవుని వాక్యం బోధిస్తుంది.

నాయందు మీకు సమాధానము కలుగునట్లు ఈ మాటలు మీతో చెప్పుచున్నాను. లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాను. (యోహాను 16:33)

మనం శాంతిని కలిగి ఉండగలమని మరియు ఆయన లోకాన్ని జయించాడని యేసు చెపుతున్నాడు, అయితే శ్రమల మధ్య "ఎందుకు? దేవుని ఉద్దేశం ఏమిటి? అని మనం అడుగుతాము. శుద్ధి చేసేవాడు ముడి బంగారాన్ని మూసలో ఉంచి, పనికిరాని (మలినాన్ని) పైకి

తీసుకురావడానికి వేడిని చేసినట్లే, దేవుడు తన ప్రియమైన పిల్లలను సామల మూసలోనికి ఉంచి, శుద్ధి చేసి, మన విమోచకుడైన యేసుక్రీస్తు రూపంలోనికి మార్చడానికి అనుమతిస్తాడు.

